## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:327 | ఆదివారం జూన్ 29 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## టీవీ ఛానెల్ ప్రధాన

### కార్యాలయంపై దాడి గర్హనీయం: పవన్ కల్యాణ్

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఓ టీవీ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఖండించారు. ఇది గర్హనీయమైన చర్య అన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలుంటే నిరసన తెలిపేందుకు ఓ విధానముందని, అందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని అన్నారు. న్యూస్ ఛానెల్‌పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. ఈ దాడికి కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## పివికి చంద్రబాబు, లోకేశ్

## ఘన నివాళి



మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నివాళు లర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పీవీని స్మరించుకున్నారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను దేశ పరిస్థితిని మార్చేశాయని గుర్తు చేసుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని అంటూ కొనియాడారు. 'భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

### తెలంగాణలో నాలుగు రోజులు వానలు.. హెచ్చరించిన ఐఎండీ..



తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, 2లో..

# పివి జయంతి

## సందర్భంగా సిఎం తదితరుల నివాళి

**ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్**

**నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు**







మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. 2లో..

## దగా క్యాలెండర్‌తో

### నిరుద్యోగ యువతను మోసం చేశారు: హరీశ్‌రావు

హైదరాబాద్: చలో సచివాలయం కార్యక్రమానికి మద్దతివ్వాలని నిరుద్యోగ యువత కోరారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. 2లో..



## కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది..

### ఆ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు: కొండా మురళి

హైదరాబాద్: కాంగ్రెస్ నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. 2లో..



# సంపాదకీయం

## ఈ సంప్రదింపులు సార్థకమయ్యేనా

ప్రతి మంత్రిత్వ శాఖకు ఒక సంప్రదింపుల సంఘం ఉంటుంది. పార్లమెంటు ఉభయసభలలోని ఎంపీలను ఈ కమిటీలో సభ్యులుగా నామినేట్ చేస్తారు. అన్ని పార్టీలకు విధిగా ప్రాతినిధ్యముంటుంది. జూన్ 2024లో 18వ లోక్‌సభ ఏర్పాటైన తరువాత ఆర్థిక మంత్రిత్వశాఖ తన సంప్రదింపుల సంఘ సమావేశాన్ని ప్రప్రథమంగా ఈ జూన్ 19న నిర్వహించింది.

ప్రతి మంత్రిత్వ శాఖకు ఒక సంప్రదింపుల సంఘం ఉంటుంది. పార్లమెంటు ఉభయసభలలోని ఎంపీలను ఈ కమిటీలో సభ్యులుగా నామినేట్ చేస్తారు. అన్ని పార్టీలకు విధిగా ప్రాతినిధ్యముంటుంది. జూన్ 2024లో 18వ లోక్‌సభ ఏర్పాటైన తరువాత ఆర్థిక మంత్రిత్వశాఖ తన సంప్రదింపుల సంఘ సమావేశాన్ని ప్రప్రథమంగా ఈ జూన్ 19న నిర్వహించింది. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలను సాకల్యంగా పరిశీలించి, పరిష్కారాలు కనుగొనేందుకు ప్రభుత్వం ఈ సంఘాన్ని ఉపయోగించుకుంటే ఆ సంప్రదింపులు నిస్సందేహంగా ప్రయోజనకరమవుతాయి. ఆర్థిక మంత్రి ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. ఈ నెల 19న జరిగిన సమావేశం లాంఛనప్రాయమైనది. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) 19 స్లైడ్‌ల పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సభ్యుల నుంచి వ్యాఖ్యలు, అభిప్రాయాలను ఆహ్వానించారు. ఆర్థికశాఖ కార్యదర్శి వాటన్నిటినీ ప్రశస్తంగా సంగ్రహించారు. అయితే సభ్యుల విమర్శలకు సమాధానమివ్వలేదు, సందేహాలకు వివరణ ఇవ్వలేదు. ఆర్థిక మంత్రి ముగింపు ప్రసంగం చేశారు. ఏ సమస్య విషయమై కూడా సంప్రదింపులు జరపనే లేదు!

అయితే సీఈఏ తన పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా నాలుగు సమస్యలపై సభ్యులు సూచనలు ఇవ్వాలని కోరారు. అవి: (1) వ్యవసాయ ఉత్పాదకతను మరింతగా మెరుగుపరిచేందుకుబీ (2) నిబంధనలను పాటించడంలో కష్ట నష్టాలను తగ్గించేందుకు ఉద్దేశించిన డీ రెగ్యులేషన్ అజెండాబీ (3) మన ఉపాధి శిక్షణా కార్యక్రమాలను కృత్రిమ మేధ, కొత్త సాంకేతికతల ఆధారిత అంతరాయాలను అధిగమించేందుకు అణుగుణంగా రూపొందించుకుని అమలుపరచటంబీ (4) ఆర్థిక వ్యవస్థ అధికారికీకరణను వేగవంతం చేయడం ఎలా... అన్న అంశాలపై సీఈఏ సభ్యుల సూచనలను ఆహ్వానించారు.

మంచి అభ్యర్థన, సందేహం లేదు. అయితే నేను అక్కడికక్కడే వెన్వెంటనే సూచనలు చేయదలుచుకోలేదు. ఆ తరువాత ఆ నాలుగు అంశాలపైన బాగా ఆలోచించాను. ఇవిగో ఇవీ నా సూచనలు:

సీఈఏ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లోని ఒక స్లైడ్‌లో కనీస మద్దతు ధర, పీఎమ్%-%కిసాన్, పీఎమ్-ఫసల్ బీమా, కేసీసీ, వ-చీూవీ, ఫుడ్ పార్క్స్,... ఇవన్నీ వ్యవసాయ ఉత్పాదక సామర్థ్యాన్ని, దిగుబడులను పెంపొందించేందుకు ఉద్దేశించినవి. మరో స్లైడ్‌లో ప్రధాన పంటల దిగుబడుల్లో పెరుగుదల వివరాలు ఇచ్చారు. ప్రతి ప్రధాన పంట విషయంలోను 2013-14, 2023-24 సంవత్సరాల మధ్య ప్రతి హెక్టారుకు దిగుబడుల సగటు పెరుగుదల, ఉత్తమ గరిష్ఠ పెరుగుదల అంకెలు ఇచ్చారు. నిజానికి 2013-14 నుంచే కాదు, 1965లో హరిత విప్లవం ప్రారంభమైన నాటి నుంచీ ఉత్పాదకత పెరుగుదలను ప్రపంచ ప్రమాణాలతో కొలవడం జరుగుతోంది. ఉదాహరణకు హెక్టారుకు గోధుమ, వరి దిగుబడుల విషయాన్ని చూద్దాం. (అంకెలు అన్నీ కిలోల్లో) గోధుమ విషయంలో మన సగటు దిగుబడులు 3,559 కాగా గరిష్ఠ దిగుబడులు 5,045 కాగా ప్రపంచ సగటు 3,548. అయితే గరిష్ఠ దిగుబడులు యూరోపియన్ యూనియన్, ఈజిప్ట్‌లలో 6,500 నుంచి 7,700 దాకా ఉన్నాయి. వరి విషయానికి వస్తే మన సగటు దిగుబడులు 2,882, గరిష్ఠ దిగుబడులు 4,516 కాగా ప్రపంచ సగటు 3,548. ప్రపంచ గరిష్ఠ దిగుబడులు చైనాలో 6,500గా ఉన్నాయి.

మరో ఉత్పాదకత కొలమానం కూడా ఉన్నది: రైతు/ రైతు కూలీ సగటు ఉత్పాదకత. భారత జనాభాలో 58 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారు (చైనా జనాభాలో కేవలం 22 శాతం మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడుతున్నారు). ఈ కారణంగా రైతు సగటు ఉత్పాదకత మన దేశంలో తక్కువగా ఉంటోంది. సగటు రైతు పేదవాడు మాత్రమే కాదు, రుణ భారంతో కుంగిపోతున్న కుటుంబీకుడు కూడా. రైతులు ఒక్కొక్కరి ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాలు సృష్టించి వ్యవసాయ రంగం నుంచి లక్షలాది రైతులు, రైతుకూలీలను వ్యవసాయేతర జీవనోపాధుల్లోకి పంపడం. అయితే పట్టణ, నగర ప్రాంతాలలో నిరుద్యోగిత ఇప్పటికే చాలా అధిక శాతంలో ఉంది. వస్తు తయారీరంగంలో పరిస్థితులు సజావుగా లేవు. ఈ కారణంగా వ్యవసాయదారులు ఇతర రంగాలకు వలసపోయేలా చేయడమనేది ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు చందంగా ఉంది. నిజానికి వ్యవసాయేతర రంగాలలోని శ్రామికులు ఇటీవలికాలంలో వ్యవసాయరంగానికి తిరిగి వెళ్లినట్టు విశ్వసనీయమైన సమాచారం ఉంది. ఈ అంశంపై ఇదీ నా సూచన: వృద్ధిరేటును శీఘ్రగతిన పెంపొందించి, తయారీరంగాన్ని విస్తరింపచేయాలి.

2014-15 ఆర్థిక సంవత్సరం తరువాత మోదీ ప్రభుత్వం పారిశ్రామిక రంగంపై నియంత్రణ మరింతగా పెంచింది. ఆర్బీఐ, కంపెనీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, ఆదాయ పన్ను విభాగం, యూజీసీ, ఇంకా ప్రతి మంత్రిత్వశాఖ, ప్రభుత్వ విభాగం కూడా వందలాది పేజీల నియమ నిబంధనలను రూపొందించి అమలుపరుస్తున్నాయి. పాత నియంత్రణ వ్యవస్థ 'క్రమబద్ధీకరణల' రూపంలో తిరిగివచ్చింది. భారతదేశంలో వ్యాపారం చేయడమంటే నియమ నిబంధనలు, ప్రభుత్వ ఆదేశాలను సవాల్ చేయడం, న్యాయస్థానాలు, ట్రిబ్యునల్స్‌లో ఉపశమనాలకు ప్రయత్నించడమే. జీఎస్టీ చట్టాలు వ్యాపార సంస్థలపై ఈ భారాలను మరింతగా పెంచాయి. జీఎస్టీ రేట్లు అధిక స్థాయిలో ఉండడం స్వతహాగా శుభస్కర విషయం కాదు. అందునా జీఎస్టీ చట్టాల కింద నియమ నిబంధనలు, నోటిఫికేషన్లు మరిన్ని అవస్థలకు కారణమవుతున్నాయి. ఆదాయపు పన్ను శాఖ, కస్టమ్స్, డీజీఎఫ్‌టీ, జీఎస్టీ విభాగాలు చట్టాలకు చెబుతున్న భాష్యాలు, వాటిని అమలుపరుస్తున్న తీరు తెన్నులు ఏ వ్యాపార సంస్థకైనా వదలని పీడకలలుగా పరిణమించాయి.

ప్రతి వ్యాపారస్తుడు చట్ట అతిక్రమణకు పాల్పడినవాడుగా, ప్రతి చార్టర్డ్ అకౌంటెంట్ సహాపరాధి, ప్రతి న్యాయవాది తోడుదొంగ అయినట్టుగా సీబీఐ, ఈడీ, డీఆర్ఐ, జీఎస్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్ఎఫ్ఐఓ వ్యవహరిస్తున్నాయి! వాణిజ్యం, పరిశ్రమలు ఆర్థికాభివృద్ధి చోదకశక్తులుగా భావిస్తే వాటికి ఊపిరాడకుండా చేస్తున్న పరిస్థితులను తొలగించాలి. ఈ అంశంలో ఇదీ నా సూచన: ప్రతి మంత్రిత్వశాఖ, ప్రతి ప్రభుత్వ విభాగమూ తాము రూపొందించిన నియమనిబంధనల పత్రాలను దహనం చేయాలి.

యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిపోర్ట్స్ చదవండి. పాఠశాల బాలల్లో పఠన, లేఖన సామర్థ్యాలు, గణిత కౌశలాలు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో విశదమవుతుంది. నాసిరకం విద్యా ప్రమాణాలతో జీవితంలోకి ప్రవేశించిన వారికి అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకునే నైపుణ్యాలు ఉంటాయా? సమాజాభివృద్ధికి దోహదం చేయడం విశ్వవిద్యాలయాల కర్తవ్యం. జ్ఞాన వికాసానికి, కొత్త ఆవిష్కరణలకు అవి తోడ్పడాలి. మరి యూజీసీ, ఎన్‌టీఏ, న్యాక్‌లు విశ్వవిద్యాలయాలు తమ విధ్యుక్తధర్మాలను సమర్థంగా నిర్వర్తించేందుకు సహాయపడుతున్నాయా? ప్రతిభావంతులైన అధ్యాపకులు, పరిశోధకులు, విద్వజ్ఞులు విదేశాలకు వలసపోక తప్పని పరిస్థితులు కల్పిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర

# పివి జయంతి

## సందర్భంగా సిఎం తదితరుల నివాళి

మొదటిపేజీ తరువాయి

సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పివి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే



మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పుకొచ్చారు. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పీజేఆర్ ఫ్లైఓవర్

## ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు నిర్మించిన పి.జనార్ధన్‌రెడ్డి(పీజేఆర్) ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు వరుసలు, 24 మీటర్ల వెడల్పుతో 1.2 కి.మీ నిర్మించిన ఈ పైవంతెన అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య నుంచి వాహనదారులకు ఊరట లభించింది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభించింది. కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ విమానాశ్రయం, అక్కడి నుంచి కొండాపూర్ ప్రాంతాలకు ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లే వెసులుబాటు ఈ ఫ్లైఓవర్ ద్వారా కలిగింది.

# దగా క్యాలెండర్‌తో

## నిరుద్యోగ యువతను మోసం చేశారు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. "దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. బాధ్యత లేదా? 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమీషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది..

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు.

అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. "నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన మా అందరిలో ఉంది" అని పేర్కొన్నారు. మరోవైపు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడారు. "మేం నోటీసు ఇస్తే కొండా మురళి వచ్చారు. ఆయన మాకు వివరణ ఇచ్చారు. రాతపూర్వకంగా కూడా వివరణ ఇచ్చారు" అని తెలిపారు.

# తెలంగాణలో నాలుగు రోజులు వానలు.. హెచ్చరించిన ఐఎండీ..

మొదటిపేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడుతాయని పేర్కొంది.

సోమవారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లితో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గింది



విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని హోంమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉందని ప్రశంసించారు. మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని.. సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా 28 సురక్ష డివైస్ కిట్‌లను అధికారులకు మంత్రి అందజేశారు. ప్రతి గ్రామం, ప్రతి వీధి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది సురక్షా 360 లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు. విజయవాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో నకిలీ ఈ-స్టాంపులు.. ముగ్గురిపై కేసు నమోదు: ఎస్పీ జగదీశ



అనంతపురం: కళ్యాణదుర్గంలో వెలుగుచూసిన నకిలీ ఈ-స్టాంపుల స్కామ్‌లో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. కళ్యాణదుర్గంలో బోయ ఎర్రప్ప నకిలీ ఈ-స్టాంపులు తయారు చేసి విక్రయించాడని ఎస్పీ తెలిపారు.

"నకిలీ ఈ-స్టాంపులు విక్రయించి మోసం చేశారని ఎస్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థ ఏజీఎం సతీష్ బాబు ఫిర్యాదు మేరకు బోయ ఎర్రప్ప, మోహన్‌బాబు, భువనేశ్వర్‌లను అదుపులోకి తీసుకున్నాం. మీసేవ నిర్వహకుడు బోయ ఎర్రప్ప రెండేళ్లుగా 15, 413 స్టాంపులు విక్రయిండు. వీటిలో ఎస్ఆర్ ఇన్‌ఫ్రాకు 438 ఈ-స్టాంపులు ఇచ్చాడు.

# జూలై 9న జరిగే కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 28)**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) బషీరాబాద్ మండలం ఎంపీడీఓ ఆఫీస్ లో అధికారికి జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.మరియు దేశవ్యాప్తంగా జూలై 9 న జరిగే కార్మికుల సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు రాక చాలా దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని,గత సంవత్సరం కాలంగా పంచాయతీ ఉద్యోగులకు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతున్నదని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా పంచాయతీ ఉద్యోగులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల చెల్లిస్తామని జనవరిలో ప్రకటించినప్పటికీ నేటికి అది అమలు కాక సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల రాష్ట్రంలో అనేక మంది కార్మికులు ఎలక్ట్రిషన్ స్తంభాలు ఎక్కి నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల ట్రాక్టర్ ఎక్కి నడుపుతూ చనిపోయారని,వారి కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు.రాష్ట్రంలో 51 వేల మంది ఇన్సూరెన్స్ సౌకర్యం లేక చాలా నష్టపోతున్నారని అన్నారు.40 సంవత్సరాల నుండి పనిచేసిన కనీస వేతనం జాడేలేదని చట్టబద్ధమైన సౌకర్యాలు నోచుకోక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని అన్నారు.అనేక సంవత్సరాలుగా పారిశుద్ధ్య పనులలో నిమగ్నమై గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచుతున్న వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను అవలంబిస్తుందని,స్వయంగా పంచాయత్ శాఖ మంత్రి మా ప్రభుత్వం ఏర్పడితే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తానని మాట ఇచ్చి తప్పుకున్నారని, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు చర్చల సందర్భంగా 14 డిమాండ్ల ను పరిష్కరించి ఉత్తర్వులు జారీ చేస్తానని నెలరోజులో వాటిని పరిష్కరిస్తామని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.వేతనాలు ఏ అధికారిని అడిగిన సరైన సమాధానం లేదని అందుకే రాష్ట్రవ్యాప్తంగా జూలై 9 న దేశవ్యాప్తంగా సమ్మె జయప్రదం చేయండని పిలుపినిచ్చారు.ఈలోపు ప్రభుత్వము అంగీకరించిన డిమాండ్స్ పై ఉత్తర్వులు జారీ చేయాలని లేనియెడల 51 జీవో సవరణ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని,కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని,పిఏప్ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఇన్సూరెన్స్ సౌకర్యం 15 లక్షలు అమలు చేయాలని కోరుతు,తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులందరు దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల బషీరాబాద్ మండల అధ్యక్షులు శామప్ప, కార్మికులు చందు, భాస్కర్, లక్ష్మి, జగ్గమ్మ, భీమమ్మ, మొగులప్ప, లక్ష్మణ్ తధితరులు పాల్గొన్నారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రిలో బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో మాజీప్రధానిభారత రత్న పీ.వీ జయంతి వేడుకలు

- జిల్లా కలెక్టర్ ఆఫీసులలో పివి కాంస్య విగ్రహాలు ప్రతిష్టించాలి.
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పీవీ జయంతి వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలి.

బ్రాహ్మణ సంఘాల విజ్ఞప్తి.

**జన సముద్రం జూన్ 28 బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





బహుబాషా కోవిధులు భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు గారి జయంతి వేడుకలు భద్రాద్రి బ్రాహ్మణ పురోహితసంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, భారతదేశం అన్ని విధాల ఆర్థిక ఇబ్బందులలో ఉండి మన బంగారాన్ని విదేశీ బ్యాంకులలో హామీగా ఉంచి అప్పులు తెస్తున్న ఆ సమయంలో భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ పి. వి అమేయమైన తన మేధాశక్తితో నూతన ఆర్థిక, పారిశ్రామిక , వ్యవసాయ, విదేశాంగ విధానాలను ప్రవేశపెట్టి అప్పు లలో ఉన్న మన దేశాన్ని అగ్రదేశాలతో పోటీపడే విధంగా భారత్ ను తీర్చిదిద్దారని, విదేశీ బ్యాంకులలో ఉన్న మన బంగారాన్ని విడిపించి ప్రజలచే జేజేలు పలికించుకున్నారని రవికుమార్ శర్మ పేర్కొన్నారు. ఈరోజు మన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు స్వర్గీయ పీవీ ప్రవేశపెట్టిన విధానాలే కారణమని తెలిపారు. వ్యక్తిగత స్వార్థం లేకుండా కేవలం దేశ0 అభివృద్ధి కోసమే కృషిచేసి ప్రపంచ దేశాలు భారత వైపు చూసేలా నూతన విధానాలు ప్రవేశపెట్టిన మాజీ ప్రధాని భారతరత్న శ్రీ పి. వి కాంస్య విగ్రహాలను ఉభయ తెలుగు రాష్ట్రాల జిల్లా కలెక్టర్ ఆఫీసులలో ప్రతిష్టించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మాజీ ప్రధాని శ్రీ పి వి జయంతులు, వర్ధంతిలు అధికారికంగా నిర్వహించాలని రవికుమార్ శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఇంగువ రామకృష్ణ శాస్త్రి, బి పవన్ కుమార్ శర్మ, ప్రతాపురం. నరసింహాచార్యులు. కోవూరు. కేదార్నాథ్, బుక్కపట్నం. రామాచార్యులు, కాదంబరి. కృష్ణ శర్మ, కాకరాల శ్రీనివాస్ శర్మ, సౌమిత్రి. భార్గవాచార్యులు, కంజర్ల జగన్, కలకోట రఘు రామ్, కె. నంబూలాద్రి, జగన్నాధాచార్యులు, బి. అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే మేలు జరుగుతుంది.

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు.
- మావోయిస్టులను కగార్ ఆపరేషన్ పేరుతో హత్య చేయడం సరికాదు.

**జనసముద్రం న్యూస్ 29 ఎల్కతుర్తి మండలం.**




ఎల్కతుర్తి మండలం కేంద్రంలో సీపీఐ పార్టీ ముఖ్యుల సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం హన్మకొండ కొండ జిల్లా ఎల్కతుర్తిలో కమలాపూర్, బీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల పార్టీ ముఖ్యుల సమావేశం శనిగరపు రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సీపీఐ కార్యకర్తలు సిద్దంగా ఉండాలని, ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని, నిత్యం ప్రజాసమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని చెప్పారు. మావోయిస్టులను కగార్ ఆపరేషన్ పేరుతో హత్య చేయడం సరికాదని, మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి కమ్యూనిస్టులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎల్కతుర్తిలో త్రిపుల్ ఐటి విద్యా కేంద్రాన్ని నెలకొల్పి ఈ ప్రాంత అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ పాటు పడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, మంచాల రమాదేవి, నకిర్త ఓదెలు, జక్కు రాజు గౌడ్, ఆదరి రమేష్, మర్రి శ్రీనివాస్, కొంగల రామచంద్రారెడ్డి, తిరుమల, మర్రి విజయ్, బొంత మల్లయ్య, చంద్రమౌళి, సుంచు కుమారస్వామి, తండ ముండయ్య, నిమ్మల మనోహర్, గడ్డం లలిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ,విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని,కావున విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుతూ, పట్టణంలో నిరూపయోగంగా ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలను పరిశీలిస్తూ ఘట్కేసర్ మున్సిపల్ లోని ముస్లిం సోదరులు అదేవిధంగా చుట్టూ ప్రక్కల గ్రామ ముస్లిం సోదరా సోదరిమణులు ఈ యొక్క పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్, నాయకులు శాశ బేగం, ఖయ్యూం, రఫిక్, గఫ్ఫార్, శానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- వర్షాకాల వ్యాధుల నుండి జాగ్రత్త అవసరం.
- అవగాహన కల్పించిన డాక్టర్ ఎన్ సౌమ్య.

**జనసముద్రం న్యూస్ 29 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎన్ సౌమ్య వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల గురించి వివరాలు తెలియజేసి వాటి నుండి తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు తెలిపారు. ఇందులో భాగంగా ఈ వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధులు ..

**1. డెంగ్యూ :**
కారణం: ఎడిస్ దోమ కాటు (శుభ్రమైన నిలువ ఉన్న నీటిలో పెరుగుతుంది) లక్షణాలు: తీవ్రమైన జ్వరము, తీవ్రమైన తల నొప్పి, శరీరము మరియు కీళ్ల నొప్పి, చర్మంపై దద్దుర్లు.నివారణ:నీటి నిల్వలు ఉండనివ్వవద్దు (పూల కుండీలు, బకెట్లు, కూలర్లు ఖాళీ చేయండి) దోమలు నివారించే క్రీమ్లు మరియు దోమతెరలు వాడండి.పూర్తి చేతులు, కాళ్ళ కప్పే దుస్తులు ధరించండి

**2. మలేరియా:**
కారణం: అనోఫిలిస్ దోమ కాటు (కాలుష్యమైన నిలువ ఉన్న నీటిలో పెరుగుతుంది) లక్షణాలు: జ్వరంతో పాటు వణుకు, చెమటలు, తలనొప్పి, వాంతులు.నివారణ:దోమ నివారకాలు మరియు దోమతెరలు వాడండి. పరిసరాలను శుభ్రంగా మరియు పొడిగా ఉంచండి సూర్యాస్తమయం తర్వాత బయటకు వెళ్ళడం నివారించండి.

**3. చికున్ గున్యా :**
కారణం: ఎడిస్ దోమ కాటు లక్షణాలు: తీవ్రమైన జ్వరము, తీవ్రమైన కీళ్ల నొప్పులు, దద్దుర్లు, అలసట నివారణ:డెంగ్యూనివారణలానే పాటించాలి.

**4. లెప్టోస్పైరోసిస్ :**
కారణం: జంతు మూత్రంతో కలుషితమైన నీటితో సంబంధం.లక్షణాలు: తీవ్రమైన జ్వరము, కండరాల నొప్పి, వాంతులు, పసుపు జ్వరం (జాండిస్) నివారణ:వరద నీటిలో కాలినడకన నడక నివారించండి.రక్షణాత్మక షూలు వాడండి. కలుషిత నీటిని తప్పించండి.

**5. టైఫాయిడ్ :**
కారణం: సాల్మోనెల్లా బ్యాక్టీరియా కలుషితమైన ఆహారం,నీరు. లక్షణాలు: దీర్ఘకాలిక జ్వరం, బలహీనత, కడుపునొప్పి, ఆకలితగ్గడం నివారణ:శుద్ధమైన, ఉడికించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు త్రాగండి ఇంట్లో తయారుచేసిన ఆహారం తీసుకోండి, బహిరంగ ఆహారం నివారించండిభోజనం ముందు చేతులు కడుగండి

**6. కాలరా**
కారణం: కలుషిత నీరు లేదా ఆహారంలో ఉండే బ్యాక్టీరియా లక్షణాలు: తీవ్రమైన విరేచనాలు, వాంతులు, నీరసంనివారణ:పరిశుభ్రత పాటించండి ముడి మరియు సరిగా వండని ఆహారాన్ని నివారించండి సురక్షితమైన నీరు త్రాగండి

**7. వైరల్ ఫీవర్ ఫ్లూ**
కారణం: వాతావరణ మార్పుల వల్ల వాయు ద్వారా వ్యాపించే వైరస్‌లు.లక్షణాలు: జ్వరం, శరీర నొప్పులు, గొంతు నొప్పి, ముక్కు కారడం నివారణ:వర్షంలో తడవకుండా ఉండండి.సమతులిత ఆహారం, విటమిన్ %జ% తీసుకొని రోగనిరోధక శక్తి పెంచండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించండి

**8. ఫంగల్ ఇన్ఫెక్షన్లు**
కారణం: తేమగా మరియు ఆర్ద్రమైన వాతావరణం లక్షణాలు : చర్మం ఎర్రగా మారడం, నొప్పి, దద్దుర్లు నివారణ:చర్మాన్ని శుభ్రంగా మరియు పొడిగాఉంచండిగాలి జారేదుస్తులువాడండి.అవసరమైతే యాంటీ ఫంగల్ పౌడర్లు/ఆయింట్మెంట్లు వాడండి.

**సాధారణ వర్షాకాల ఆరోగ్య సూచనలు..**
వర్షంలో బయటకి వెళ్లేప్పుడు గొడుగు వాడండి.వర్షంలో ఆడటం నివారించండి భోజనం తినే ముందు కనీసం 15 సెకన్లు చేతులు కడుగండి తుమ్మే/దగ్గే సమయంలో రుమాల్ వాడండిజలుబు/దగ్గుతో ఉన్నపుడు మాస్క్ ధరించండిమందులు సరిగ్గా వాడండి.శుద్ధమైన, ఉడికిన లేదా ఫిల్టర్ చేసిన నీరు మాత్రమే త్రాగండి తాజా, ఇంట్లో వండిన ఆహారం తీసుకోండిదోమనివారణకు కాయిల్‌లు, రెపెలెంట్లు, నెట్లు వాడండి.విటమిన్‌లతో నిండిన పండ్లు (లెమన్, ఆరంజ్ వంటి సిట్రస్ పండ్లు) తీసుకొని రోగనిరోధక శక్తి పెంచుకోండి అని డాక్టర్ ఎం సౌమ్య తెలియ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండ..

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో.
- జిల్గుల గ్రామంలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేశారు.



**జనసముద్రం న్యూస్ 29 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. లబ్ధిదారులైనటువంటి కెక్కెర్ల శ్రీనివాస్ కు 60000/ వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్, తంగేళ్ల ప్రవీణ్ కుమార్, రావుల గుండయ్య, బిల్లా ప్రభాకర్, ముచ్చ తిరుపతి రెడ్డి, గూటం సమ్మిరెడ్డి, పల్లె రాజయ్య గౌడ్, వేముల మనోహర్, ఆరెపల్లి సారయ్య, ఆరెపల్లి ప్రభాకర్, ఆరెపల్లి రాజయ్య, ఎండి మీరా సాబ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస పిల్లల ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్**



భువనగిరి పట్టణంలోని న్యూ కుమ్మరి వాడ డాక్టర్ పద్మజ ఆసుపత్రి ఎదురుగా గల శ్రీ శ్రీనివాస పిల్లల జనరల్ ఆసుపత్రిలో శనివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తాడూరి నరోత్తం తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ జి.అఖిల,డాక్టర్ ప్రశాంత్,పోకల లు సుమారు 200 మందికి బిపి,షుగర్,గుండె,థైరాయిడ్ లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,నాయకులు వడిచర్ల కృష్ణ యాదవ్,తాడూరి బిక్షపతి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారంరాంపల్లి రోడ్డు విస్తరణ... ఇది పరిస్థితి

**జన సముద్రం న్యూస్ కీసర ప్రతినిధి**



నాగారం నుంచి రాంపల్లి మధ్య రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. పై దృశ్యం సాక్ష్యంగా నిలుస్తుంది. ఓ చిన్న కారు రోడ్డులో ఏర్పడిన గుంతలో కూరుకుపోయింది. ఆ ప్రాంతంలో పునర్నిర్మాణ పనులు పూర్తిగా లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదకరమైన స్థితులు నెలకొన్నాయి. ఈ దారిలో రోజు వేలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఈ రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ చేసిన బైండ్ల రాజ్ కుమార్

జన జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 29 మెదక్ జిల్లా





చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంబాజీపేట గ్రామానికి చెందిన బైండ్ల రాజకుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం గొప్ప అవకాశం, ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి నోట్ పుస్తకాలు మాత్రం విద్యార్థులు కొనుకుంటున్నారు. వారికి ఆ భారం లేకుండా ఉండాలని ఈ కార్యక్రమం. విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలకు చేరాలని సమాజంలో మన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ కు విద్యార్థుల తల్లిదండ్రులనుండి పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి అని కోరుకుంటున్న. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సన బాలకిషన్, కాపు సాయిలు, సుంకరి చంద్రగౌడ్, కపర్తి శ్రీనివాస్, సానా లక్ష్మణ్, బైండ్ల దశరథం, చాకలి సిద్దిరాములు, యువజన విభాగం నాయకులు సన మోహన్, MD రషీద్, కాపు రంజిత్, అవుసుల రామ్, చాకలి మహేష్, కూర్మ సంతు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మత్తు పదార్థాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

జనసముద్రం న్యూస్ జూన్ 29 హుజురాబాద్



స్థానిక హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రిన్సిపాల్ శ్రీ.వి.ఆంజనేయరావు ముఖ్య అతిథిగా శ్రీ.పి.బి కిరణ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి హుజురాబాద్ ని,అతిథులుగా శ్రీ. వై.అరుణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ.వై.రమేష్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ను ఆహ్వానించి,విద్యార్థిని విద్యార్థులకు నిషేధిత మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పి. బి.కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల వయస్సు అన్నింటికి ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు,యువత మీరు ఎంతో భవిష్యత్ ఉన్నవారు కావున మంచి విద్యను అభ్యసించి మీ తల్లి తండ్రులకు ,దేశానికి ఉపయోగపడాలని సూచించారు. వై.అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే ద్విచక్రవాహనాలు నడుపరాదు, అతివేగంతో ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురికావద్దు, ప్రతీ ఒక్కరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ,తోటి వారికి సహాయపడుతూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు మాట్లాడుతూ చిన్న వయస్సులో ఉన్న మీకు ఎంతో భవిష్యత్ ఉంది కావున,క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి,దురలవాట్లకు దూరంగా ఉండి మీ తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తేవాలని భవిష్యత్ ఉన్నత చదువుల గురించి ఆలోచనాత్మక సందేశాన్ని విద్యార్థులకు ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు తులసీ దాసు, విజేందర్ రెడ్డి,బండి. రాజశేఖర్, ప్రసాద్, సుహాసిని మేడం, విద్యార్థిని విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా సీతక్కను కొనసాగించాలి

● కాంగ్రెస్ పార్టీ నాయకులు గేడం శ్రీధర్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 29




ఆదిలాబాద్ అంటేనే ఆదివాసుల జిల్లా గా పేరుపొందిన ఆదిలాబాద్ జిల్లాకి ఆది వాసి మంత్రి సీతక్క ను యధావిధిగా ఇంచార్జిగా కొనసాగిస్తూ గిరిజన శాఖ అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గేడం శ్రీధర్ అన్నారు. ఆయన ఆదివారం ఈ సందర్భంగా మా ట్లాడుతూ మంత్రి సీతక్క ఏడాదిన్నర కాలంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగుతూ జిల్లాపై పూర్తి అవగాహన పెంచుతుందని ఆదిలాబాద్ జిల్లాలో అధిక శాతం గిరిజనులు ఉండటం వల్ల గిరిజన మంత్రి ఉంటే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఏడాదిన్నర కాలంలో చేసి నవనీతీరుతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పై సంపూర్ణమేన అవగాహన కలిగి ఉందని ఆమె జిల్లా ఇంచార్జి మంత్రిగా చేస్తే వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని గిరిజనులకు న్యాయం జరిగే అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల సమస్యలపై మంత్రి సీతక్కకు పూర్తిగా అవగాహన ఉందని ఆమె ఉండటంవల్ల ఆదివాసి గిరిజనులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొ న్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఉంటే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గిరిజనులతో పాటు గిరిజనేతరులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఏడాదిన్న రపైగా జిల్లా మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ను వేరే జిల్లా ఇన్చార్జిగా ప్రకటించడం సబబు కాదని ఇక్కడున్న గిరిజనుల పైన గిరిజనేతరుల సమస్యల పైన పూర్తి అవగాహనతో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్ళుతున్న తరుణంలో ఆమెకు వేరే జిల్లాకేటాయించడం ఈ జిల్లా ఆదివాసి, గిరిజనులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్కను కొన సాగించేలా తిరిగి బాధ్యత ల అప్పగించాలని ప్రభుత్వానికి ఆయన కోరారు.

# జిల్లా కోర్టుకు బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు ఘనంగా స్వాగతం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్




కుషాయిగూడ లోని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కోర్టులో బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు శనివారం రోజున బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.తొలుత మల్కాజ్ గిరి కోర్టు నుంచి మిర్యాలగూడకు బదిలీ అయిన మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.అదే విధంగా కూకట్ పల్లి కోర్టు నుంచి బదిలీపై వచ్చిన మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి తిరుపతి,కరీంనగర్ కోర్టు నుంచి బదిలీపై వచ్చిన మూడవ అదనపు జూనియర్ జడ్జి శ్రీమతి సరళ రేఖలకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా న్యాయస్థానం బార్ అసోసియేషన్ తరపున సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేవూరి అమరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ ఎన్.శ్రీదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్, అసోసియేషన్ సెక్రటరీ బాపిరెడ్డి, కార్యవర్గ సభ్యులు మాధవి, ధనలక్ష్మి, రేణుక, వెంకటేష్, మురళి, శివకుమార్, రాధ ప్రసన్న, దినేష్, సొరేష్, సాయి సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ లోని ఆలయాల అభివృద్ధి కొరకు కృషి

● కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్



చర్లపల్లి డివిజన్లో దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.మంత్రి సానుకూలంగా స్పందిస్తూ,అభివృద్ధి పనులను అతి త్వరలో మంజూరు చేయిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.విన్నప అంశాలు కుషాయిగూడలో వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న అర ఎకరం స్థలంలో కళ్యాణ మండపం మరియు దేవాదాయ సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి.మరియు ఆలయం పరిసరాల అభివృద్ధికి చేపట్టాలి.పెద్ద చర్లపల్లిలో రామాలయం కోసం షెడ్ నిర్మాణం మరియు పరిసరాల అభివృద్ధి చేపట్టాలి.చిన్న చర్లపల్లి మహంకాళి అమ్మవారి ఆలయం పరిసరాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలి.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి అత్యుత్తమంగా జరుగుతోందని,ప్రజల భక్తి,విశ్వాసానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జూన్.29) జనసముద్రం ఘట్కేసర్




మున్సిపాలిటీ అవుషాపూర్ గ్రామానికి చెందిన పడిగం బిక్షపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60,000/- వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావడి మాధవరెడ్డి,కందకట్ల సందీప్ రెడ్డి,మేడబోయిన జంగయ్య,డొంకని శంకర్ గౌడ్,కొట్టి సుధాకర్ రెడ్డి,ముద్దం మల్లేష్ యాదవ్,ఎలుసాని చిన్న యాదవ్,నర్సింహా నాయక్ లు లబ్ధిదారుడికి అందజేశారు.

# దేశానికి పీవీ నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయం

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 29



ఉట్నూర్ : దేశంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహానేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు 104 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.అనాడు దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి,ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీ నరసింహారావు గారిదని అన్నారు. తీవ్ర వాదాన్ని అణిచివేసేందుకు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు.వారు దేశానికి, రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య మిశ్రా ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్ చర్లపల్లి:-



ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీలకి చెందిన రెడ్డి కాలనీ,భగవాన్ కాలనీ,కృష్ణ నగర్,ఎం.ఎం.ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్త ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రా కి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి,జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,వెలుమ రెడ్డి,అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వడ్ల బోనస్ కింటల్ 500 లెక్క రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలి

● బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లి శ్రీను ముదిరాజ్

వెల్దండ,జూన్,29(జనసముద్రం న్యూస్)



వెల్దండ మండల బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ యువ నాయకులు పిల్లి శ్రీను ముదిరాజ్ మాట్లాడుతూ వెల్దండ మండలం అన్ని గ్రామాల్లో రైతులకు వడ్ల బోనస్ ఇంతవరకు పడలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర అవుతుంది రైతుల గోస ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదు కాంగ్రెస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుల్లారా రైతులను పట్టించుకోండి రైతుల దగ్గర నుండి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేసింది కానీ ఇంతవరకు కింటలకు 500 చొప్పున ప్రతి రైతుకు ఇస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికీ రెండు నెలలు అవుతుంది వడ్ల బోనస్ రైతుల అకౌంట్లో జమ కాలేదు రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు వెంటనే వడ్ల బోనస్ విడుదల చేయాలి లేనిపక్షంలో రైతులతో కలిసి మార్కెట్ యార్డ్ సింగిల్ విండో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా అన్నారు

# సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు

జనసముద్రం న్యూస్ సుల్తానాబాద్, జూన్ 29



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ అవినీతిశాఖ (ఏసీబీ) అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. బాధితుని ఫిర్యాదుపై శుక్రవారం ఏసీబీ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈక్రమంలో, పని పూర్తి చేయడానికి రూ.5,000 లంచం తీసుకుంటున్న ఆసిస్టెంట్ ఇంజినీర్ వినోద్, బిల్ కలెక్టర్ విజయ్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు.ప్రస్తుతం కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఆపాలి

- **విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడమే పరిష్కారం.**

**జనసముద్రం న్యూస్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం, జూన్29**

విశాఖ స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ పర్నేస్ %-%3ను తిరిగి 2025 జూన్ 27న ఉత్పత్తి ప్రారంభించడాన్ని అభినందిస్తున్నాం. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలంటే విశాఖ స్టీల్‌కి క్యాప్టివ్ మైన్స్ కేంద్ర ప్రభుత్వం కేటాయించడమే సరైన పరిష్కారం. కనీసం సెయిల్‌లోన్కెనా విలీనం చేయాలని కోరుతున్నాము. కేంద్ర ప్రభుత్వం కావాలనే క్యాప్టివ్ మైన్స్ ఇవ్వకుండా విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాల్లోకి నెడుతున్నది. ప్రతి సంవత్సరం సొంతగనులు లేనందువలన సుమారు 4వేల కోట్లు విశాఖ స్టీల్‌ప్లాంట్ అదనంగా ఖర్చు చేయాల్సి వస్తున్నది. డాబా గార్డెన్స్ వి.జె.యఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నర్సింగరావు, డి ఆదినారాయణ కో కన్వీనర్ రామచంద్ర రావు, వి శ్రీనివాసులు పాల్గొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని ఉత్పత్తి విభాగాల ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు అప్పగించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని రెండు ముఖ్య విభాగాల్కెన సింటర్‌ప్లాంట్ మరియు రామెటీరియల్ హాండ్లింగ్ ప్లాంట్ (ఆర్.ఎం.హెచ్.పి) విభాగాల ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ పనులు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆశక్తి గల కాంట్రాక్టర్లకు జూల్కె 12వ తేదీ నాటికి టెండర్లను ఆహ్వానించింది. ఈ విధంగా స్టీల్‌ప్లాంట్‌ను 13 విభాగాలుగా చేసి అన్ని విభాగాలను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు




అప్పగించడానికి పూనుకున్నది. ఇప్పుడు పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లకు ఉత్పత్తిలో ఎటువంటి భాగస్వామ్యం ఉండదు. క్రొత్తగా వచ్చే కాంట్రాక్టరు వారి మనుషులు మాత్రమే ఉంటారు. కాంట్రాక్టర్లు తమ లాభాలకోసమే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నడిపిస్తారు. ఈ పద్దతిలో ఇప్పటికే విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో తారాపూర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని మార్కెటింగ్ విభాగం నడిపిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ఈ కంపెనీ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అండతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో అడుగుపెట్టింది. ఈ కంపెనీ ఏ చట్టాలను అమలు చేయడం లేదు. ఈ విధంగా ఉత్పత్తి విభాగాలన్నింటిని కాంట్రాక్టర్లకు అప్పగించే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుంచి విశాఖ స్టీల్‌ప్లాంట్ ముఖద్వారం కూర్మన్నపాలెం వద్ద రిలే నిరాహారదీక్షలు 1583రోజులు సాగాయి. జూన్ 12 వ తేదీ రిలేనిరాహారదీక్ష శిభిరం వర్షానికి కూలిపోయింది. ఆనాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ అండతో పోలీస్ విభాగం కేంద్ర ప్రభుత్వం రెండూ కలిసి ఈ శిభిరంలో ఎలాంటి నిరాహారదీక్షలు జరగకుండా అడ్డుకుంటున్నారు. మే 20నుంచి విశాఖ స్టీల్‌లో వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు జరిపిన నిరవధిక సమ్మెను దుర్మార్గంగా అణిచివేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆధునిక జ్కెలుగా మార్చారు. పర్మినెంట్ ఎంప్లాయీస్‌ను లంచ్‌టైంలో కూడా సమ్మెకు మద్దతుగా మీటింగ్‌లు పెట్టనివ్వడం లేదు. రిలేనిరాహరదీక్ష శిభిరానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విశాఖ స్టీల్‌లో 7గురు పర్మినెంట్ యూనియన్ నాయకులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. నలుగుర్ని సస్పెండ్ చేసారు. తీవ్రమైన నిర్భంద వాతావరణంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ నడుస్తున్నది. విశాఖ స్టీల్‌లో ఎమర్జెన్సీ పరిస్థితి ఏర్పడిరది. ప్రజాస్వామ్యం గురించి పదే పదే మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతితోటే ఈ నిర్బంధం సాగుతోంది. విశాఖలోని ఇతర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో గాని, ఇతర స్టీల్‌ప్లాంట్‌లలో ఎక్కడాలేని నిర్బంధకాండ ప్రైవేటీకరణ అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నాగం పన్నారు. 10 సం?లకు పైగా విశాఖ స్టీల్‌లో పర్మినెంట్ కార్మికుల రిక్రూట్‌మెంట్ లేదు. గత మూడు మాసాల్లో సుమారు 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, నష్టపరిహారం చెల్లించకుండా దుర్మార్గంగా తొలగించారు. అనుభవం మరియు నైపుణ్యం ఉన్న పర్మినెంట్ ఉద్యోగులు, ఆఫీసర్లను బలవంతంగా వి.ఆర్.ఎస్ ఇచ్చి ఇళ్ళకు పంపుతున్నారు. స్థానికులకు ఉపాధిలేకుండా చేసి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కాంట్రాక్టర్లతో విశాఖ స్టీల్ నడపాలని కేంద్ర ప్రభుత్వం ప్రయిత్నిస్తున్నది. ఒకవైపున వేలాదిమంది నిర్వాశితులను ఉద్యోగాల నుంచి తొలగిస్తుంటే స్థానిక గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నిర్వాశితుల కాంట్రాక్ట్ కార్మికులతో పర్సనల్ ఆఫీస్‌కు మొహజర్లు సమర్పించమని మోసగిస్తున్నారు. ఇప్పుడున్న పర్మినెంట్ మరియు కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాల కాంట్రాక్టర్లు మరియు వారి మనుషులతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నడపాలని చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తున్నాం. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను రప్పిస్తే ప్రతిఘటిస్తామని హెచ్చరిస్తున్నాం.

# జూలై 9 సమ్మె జయప్రదం చేయండి

- **మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజు**

**జనసముద్రం న్యూస్, మద్దిపాలెం,, విశాఖపట్నం, జూన్29,**

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశ వ్యాప్త సమ్మను మున్సిపల్ కార్మికుల విజయవంతం చేయాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు రాజు కోరారు. జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జోన్ 3 మహాసభ మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో ఉన్న కామ్రేడ్ సీతారాం ఏచూరి భవనంలో కే కుమారి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య వక్తలుగా యు రాజు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ యజమానులకు అనుకూలంగా లేబర్




కోర్సును తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్‌అమలు అయితే కార్మికులు బానిసలుగా మారుతారన్నారు. కార్మికులకు నష్టదాయకమైన ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయించుకోవడమే యూనియన్ ప్రధాన లక్ష్యం అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ కార్మికులతో సమానంగా వేతనం చెల్లించాలని జీవిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, సిఐటియు గౌరవాధ్యక్షుడు పి. వెంకటరెడ్డి, అధ్యక్షులు టీ నూకరాజు డిమాండ్ చేశారు. మహాసభలో ముందుగా గడచిన మూడేళ్లలో మృతి చెందిన కార్మికులకు నివాళు లర్పించారు. యూనియన్ ఆధ్వర్యంలో జోన్ పరిధిలోని 10 వార్డుల్లో పోరాటాలు విజయాలను కార్యదర్శి జె. అర్ప్.నాయుడు ప్రవేశపెట్టారు. మరణించిన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్థానే వారి కుటుంబీకులకు ఉద్యోగాకాశం కల్పించకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, కార్మికుల సమస్యలపై కౌన్సిల్లో హామీలే తప్ప అమలు జరగడం లేదని మండిపడ్డారు. అనంతరం 22 మందితో నూతన కమిటీ ఏర్పాటైంది. గౌరవాధ్యక్షులుగా వి కృష్ణారావు, అధ్యక్షులుగా ఆర్ శ్రీనివాస్, కార్యదర్శిగా జేఆర్ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే కుమారి, ఉపాధ్యక్షులుగా కొండమ్మ, వెంకటరమణ, హాయ్ కార్యదర్శిగా లలిత, జగదీశ్వర్లు తోపాటు మిగిలిన వాళ్ళు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిఐటియు మద్దిలపాలెం జోన్ అధ్యక్షులు డి అప్పలరాజు, కార్యదర్శి పి వెంకట్రావు, ఉపాధ్యక్షులు వి నరేంద్ర కుమార్, మున్సిపల్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్ గొలగాని అప్పారావు, ఈ ఆదినారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఉమ్మడి జిల్లాలలో ప్రముఖ పరిశ్రమ రేమండ్ గ్రూప్ భారీగా పెట్టుబడి

- **జిల్లాలో పరిశ్రమల ద్వారా 6,571 ఉద్యోగాలు**
- **హర్షం వ్యక్తం చేసిన బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి**

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూన్ 29:-**

అనంతపురం,సత్య సాయి జిల్లాలో రాప్తాడు,గుడిపల్లి, టేకులోడు గ్రామాల పరిధిలో ప్రముఖ పరిశ్రమ రేమండ్ గ్రూప్ రూ.1,201.95 కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు ఏర్పాటు చేయనుంది.ఈ పరిశ్రమల ద్వారా దాదాపు 6,571 మంది యువతీ యువకులకు



ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.ఈ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది.దీనిపై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమవుతుందని మళ్లీ ఒకసారి నిరూపితమైంది. రేమండ్ వంటి సంస్థల పెట్టుబడులు స్థానిక నిరుద్యోగ యువతకు నూతన ఆశలు నింపుతున్నాయి.ఇలాంటి పరిశ్రమల ద్వారా జిల్లాకు, రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పరిశ్రమల జిల్లా కేటాయింపుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లాకు చెందిన మంత్రులు సత్యకుమార్ యాదవ్,సవితమ్మ మరియు ప్రజాప్రతినిధులందరికీ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నిరుద్యోగ యువత తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఈ ప్రాంతంలో నెలకొననున్నాయని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజలకు మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని చింతా శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి రాబోయే పవిత్రోత్సవాలు దాత.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 29 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరగబోయే పవిత్రోత్సవాలు శ్రావణ శుద్ధ త్రయోదశి నుండి బహుళ పాడ్యమి వరకు నిమిత్తము వెచ్చించుటకు భీమవరం వాస్తవ్యులు



జి. వి. ఎస్. ఎస్ సోమరాజు వారి తండ్రి అయిన గోట్టిముక్కల భీమరాజు పేరున 2,00,000/-రూపాయలు యు బి ఐ చెక్కును శనివారం నాడు ఆలయ అధికారికి అందజేశారు అనంతరం దేవస్థాన పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపారు తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

# ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్న ప్రసాద్ భోజనాల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూన్ 29**





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీకి ఈ వారం దాతలుగా చింతపల్లి వాస్తవ్యులు నివాసం అమెరికా, మిట్టపల్లి శివరాం ధర్మపత్ని రమాదేవి వారి కుమారులు సాయి, వైభవ్, సిహెచ్ శివనాగిరెడ్డి ఈవో సింగరేట్ల దేవస్థానం, కొత్త రమాదేవి కుమారుడు ఆదినారాయణ ధర్మపత్ని వెంకట పూజ మానస, పఠాన్ దస్తగిరి బుజ్జి ధర్మపత్ని హుస్సేన్ బి మషిర హనీ వీరందరూ అన్నప్రసాద భోజనాలకు సహకారం అందించడం జరిగింది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు. హైమావతి, చింతల శారద, గుండా మహేశ్వరి, ఊటుకూరు వాణి, గుండా ప్రసన్న, ఆతుకూరి అంజలి, సూరే ధనలక్ష్మి, కొత్త హనుమాయమ్మ, ఊటుకూరి వెంకాయమ్మ, నాళం ఆదిలక్ష్మి, చింతా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ మాతృమూర్తికి నివాళి అర్పించిన ఐ.వి.సుబ్బారావు

**జనసముద్రంన్యూస్, జూన్ 29**





ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు, పల్నాడు జిల్లా గురజాల వాస్తవ్యులైన ఏచూరి శివ మాతృమూర్తి మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గురజాలలో ఏచూరి శివ మాతృమూర్తి పార్థివదేహాన్ని శనివారం సుబ్బారావు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సుబ్బారావు తో పాటు బిగ్ టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ నవీన్ , బాపట్ల జిల్లా అధ్యక్షులు రాంబాబు , పల్నాడు జిల్లా కార్యదర్శి నాగరాజు, కోశాధికారి వెంకటప్పయ్య, ఐజేయూ నాయకులు శ్రీనివాసరావు, కౌన్సిల్ మాజీ సభ్యులు మస్తాన్ వలి, జర్నలిస్ట్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా మెంబర్ రమేష్, జిల్లా కమిటీ మెంబర్ అశోక్, నరసింహారావు,బిగ్ టీ.వి. రిపోర్టర్లు, జిల్లా నాయకులు, పల్నాడు గుంటూరు జిల్లా యూనియన్ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మరియు పలువురు మీడియా మిత్రులు కూడా నివాళులర్పించారు.

# ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ని యడ్లపాడులో కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్ బీ జూన్ 29, మాచర్ల**

ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడి తో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి యడ్లపాడు సమీపంలోని జిందాల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నందు సాలీడ్ వెస్ట్ మేనేజ్మెంట్ ద్వారా విద్యుత్ ఎలా ఉత్పత్తి చేయాలి, వ్యర్థాల ద్వారా సేంద్రీయ ఎరువులు ఎలా తయారు చేయాలి, రీసైక్లింగ్ వంటి అంశాలతోపాటు ప్లాంట్ నిర్వాహణను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

# మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడిని ఖండించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, జూన్ 29:-**



హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని ఏదైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు.లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారం లీగల్ గా ప్రొసీడ్ కావచ్చని ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు.ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అందుకు కారకులైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ద్వారా కోరారు.

# రాయచోటిలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ

- **శ్రీమతి హరితమ్మ చేతుల మీదుగా యూనిఫాంలు అందుకున్న విద్య కుసుమాలు**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 29:**



రాయచోటిలోని బెతల్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. పిల్లల చదువులో ఆసక్తి పెంచేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అంకితభావంతో ఉంటామని హరితమ్మ తెలిపారు.

# నూతన అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ బీకె పార్థసారథి మరియు మంత్రి సవితమ్మ

**పెనుకొండ,జన సముద్రం న్యూస్, జూన్ 29:-**

పెనుగొండ పట్టణం జూనియర్ కాలేజీ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు నూతన అన్న క్యాంటీన్ భవనం కోసం 61 లక్షలతో మంజూరు చేయగా శనివారం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజ చేసిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకె పార్థసారథి మరియు మంత్రి సవితమ్మ,అనంతరం ప్రజలను ఉద్దేశించి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షపాతి, కూడు గూడు నినాదంతో ఆనాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ



స్థాపించారన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత నందమూరి తారకరామారావుది అయితే ఈనాడు ఐదు రూపాయలకే పేదలకు అన్నం పెట్టిన ఘనత మన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది అన్నారు.అంతే కాకుండా గత ప్రభుత్వంలో చేసిన రీ సర్వే కారణంగా ఎంతోమంది జాయింట్ ఎల్పిఎం నెంబర్ ల వలన సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు.వాటిని రెవెన్యూ అధికారులు త్వరగా పరిష్కరించాలని కోరారు. అంతేకాదు వచ్చే వారం 10 రోజుల్లోనే అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారాటేలో సత్తా చాటిన రమేష్ తైక్వాండో శిక్షణ కేంద్రం విద్యార్థులు..

- **అభినందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ..**

**దామరచర్ల మండలం. జూన్29.**

**(జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రానికి చెందిన రమేష్ తైక్వాండో మరియు శారీరక ఆరోగ్య శిక్షణ కేంద్రం విద్యార్థులు 25-06-2025 నుండి 27-06-2025 వరకు హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో గల బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి 8వ ఓపెన్ 2025 జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ లో పాల్గొని అన్నెం అఖిల్ రెడ్డి,తాటి సాయివెంకట్,గోలి దేవేంద్ర నాద్ ముగ్గురు బంగారు పతకాలు సాధించిగ కేశగోని దేవకీనందన్ రజక పతకం మరియు దారగాని సాయి ఈశ్వర్,కేశగోని జ్ఞానదీప్,యాగ్రం విరించిత్ నందన్ రెడ్డి,అల్లంపల్లి





భువనేశ్వర్,భండేలగం అనిల్ కుమార్ జోషి ఈ ఐదుగురు కాంస్య పతకాలు గెలుపొందారు,పతకాలు గెలుపొందిన విద్యార్థులకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ మరియు తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్,ఎస్ఐ ఏ శ్రీకాంత్ రెడ్డి,శాంతినికేతన్ ప్రిన్సిపాల్ లీమా మేరీ సిస్టర్,కుందూరు బాలకోటి రెడ్డి మరియు పలువురు నాయకులు అభినందించింది సన్మానించారు,అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తల్లి తండ్రులు కూడా పిల్లలకి క్రీడలపై అవగాహన కల్పించాలని కరాటేను విద్యార్థులు ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని కరాటేతో క్రమశిక్షణ ఆత్మవిశ్వసం,ఆత్మరక్షణ ఉంటుందని కరాటేకు స్పోర్ట్స్ కోటాలో 2 శాతం రిజర్వేషన్ ఉందని అలాగే మా తరుపున మరియు ప్రభుత్వం తరుపున విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారలు అందిస్తామని అన్నారు,అనంతరం తైక్వాండో శిక్షణ కేంద్రం కోచ్ బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ గోలి రమేష్ ను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 29 :**

వైఎస్ఆర్సిపి మండల మైనారిటీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఇంట్లో ఇటీవల జరిగిన కుమార్తె వివాహానికి హాజరు కాలేకపోవడంతో శనివారం నాడు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జాకీర్ హుస్సేన్ ఇంటి వద్దకు వెళ్లి నూతన వధూవరులను వారి కుటుంబాన్ని శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా ఆరోగ్యంగా సాగాలని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఇంటి వద్దకు



వచ్చిన ఎమ్మెల్యే గారికి స్వాగతం పలుకుతూ బాణాసంచా పేల్చి పూలమాలవేసి దుశ్శాలతో సత్కరించి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కలిసి ఎమ్మెల్యే గారితో ఫోటోలు దిగారు అనంతరం కొద్దిసేపు వారితో ఎమ్మెల్యే ముచ్చటించడం జరిగింది ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వధూవరులను ఆశీర్వదించేందుకు మా ఇంటికి ఎమ్మెల్యే గారు వచ్చి ఆశీర్వదించడం మాకు గర్వకారణం ఇది మా కుటుంబానికి ఎంతో గౌరవంగా ఉంది అని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముస్లిం సోదరులు గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ కొండ మాస పల్లి సర్పంచ్ శివ నారాయణ రవి రెడ్డి,పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానం .

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 29 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీలో దేవినేని వారి గూడెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు చిలుకూరి ప్రసాదరావు వారి అనుచరులు సుమారుగా 50 కుటుంబాలు గోపాలపురం నియోజకవర్గం శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు ఈ కార్యక్రమం





మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, ఏవులూరు దాలయ్య ,దేవరపల్లి వీరస్వామి చౌదరి , మద్రాసు రాము, పోలిన శ్రీను మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చంద్రావు గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ ,మాసిరెడ్డి హరిబాబు ,పసుపర్తి సోమశేఖర్ ,జడ్పిటిసి శామ్యూల్, గ్రామ సర్పంచ్ శ్రీమతి నంగేడ్ల జ్యోతి ,యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ ,నాదెండ్ల వేణు పాకలపాటి ,మాణిక్యాలరావు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జూలై 9న జరిగే దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయండి

- **నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి**
- **వినాశకరమైన ప్రైవేటుకర విధానాల్ని విడనాడాలి**
- **కనీస వేతనాలు అమలు చేయాలి**
- **ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు**

**జనసముద్రంన్యూస్, జూన్ 29**

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని చిత్రాలయ సెంటర్ ఆయిల్ మిల్లు వద్ద జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత సమ్మెను



విజయవంతం చేయాలని అందరికీ కరపత్రాలు, సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ సంపదను ఆదానీ, అంబానీలకి తాకట్టు పెడుతూ అప్పనంగా దేశ సంపదని అప్పజెవటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని రద్దు చేయాలని, పెరిగినటువంటి ధరలను తగ్గించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, పార్టీ కార్యదర్శి సత్యనారాయణ రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, తోట నరసింహారావు,కొవ్వూరి బాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పీవీ నరసింహారావు కి నివాళు లర్పించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 29**





భారత దేశ తొలి తెలుగు ప్రధాని, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహు భాషా కోవిదుడైన పీవి నరసింహారావు భారత దేశ తొలి తెలుగు ప్రధాని గా మంచి గుర్తింపు పొందారని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ లకు ప్రజా సమస్యల పరిష్కారిగా వేదికను నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారి మురళి.

**పల్నాడు జిల్లా ప్రతినిధి. జనసముద్రం న్యూస్. జూన్ 29.**



పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారిమురళిసంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 20 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చొరవ తీసుకోని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో పర్యటించిన శ్రీమతి మండిపల్లి హరితమ్మ, మండిపల్లి రాహుల్ రెడ్డి

- **వార్డులలో మౌలిక సదుపాయాలపై ప్రజలను ఆరా**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 29:**



రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ రాయచోటి టౌన్‌లోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల పరిస్థితులపై స్థానికులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను ఆరా తీశారు. ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హరితమ్మ హామీ ఇచ్చారు.

# షేక్ మునీరా ఆహ్వానం మేరకు తేనేటి విందులో పాల్గొన్న శ్రీమతి హరితమ్మ

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 29:**

రాయచోటి పట్టణంలోని 12వ వార్డు, బేతల్ కాలనీలో షేక్ మునీరా ఆహ్వానం మేరకు కటారు మదన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి మండిపల్లి హరితమ్మ వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, మహిళా సంఘాలు హరితమ్మ కి హార్దిక స్వాగతం పలికారు.



# కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుంది..

- **ఎంపిపి సుదర్శన్ రెడ్డిని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 29**

కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బెయిల్ పై విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లె లోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు.సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారమే లక్ష్యంగా ,ఒక కుటుంభంలాగా ఒకరికొకరం తోడుగా నిలుద్దామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 29 జూన్.2025

# కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న రెడ్డి చెరువుపల్లి గ్రామ ప్రజలు :- పట్టించుకోని సర్పంచ్

**గోరంట్ల,జనసముద్రం న్యూస్,జూన్ 29:-**
గోరంట్ల మండలం రెడ్డి చెరువుపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం ఊరిలో ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోవడంతో మూడు రోజులుగా కరెంటు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.
ఈ విషయం గ్రామ సర్పంచ్ కు అనేకసార్లు తెలియజేసినపట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఉన్నాడా లేదా అనే ఆవేదనలో ప్రజలు..మాసమస్యలు పట్టించుకోకపోతే ఇంకెవరికి చెప్పుకోవాలి ఓట్లు కావలసినప్పుడు మాత్రమే మా దగ్గరికివస్తారు..మాసమస్యలుఅస్సలుపట్టించుకోవడంలేదని తీవ్ర మనోవేదన కి గురవుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



సర్పంచ్వారిసమస్యను పరిష్కరించకపోవడం తో మండల కూటమి నాయకులు స్థానిక నాయకులు గ్రామ ప్రజలు సంబంధిత ఏఈ తో మాట్లాడి గ్రామంలో పాడైపోయిన రెండు ట్రాన్సపార్మర్ లు



శనివారంసరిచేయించు కున్నామని ఇటువంటి సమస్యలు మరోసారి రాకుండా సంబంధిత అధికారులు చొరవతీసుకోవాలని స్థానిక నాయకులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నామన్నారు.

# నూతన అన్న క్యాంటీన్ భావన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ బికే పార్థసారథి



**జనసముద్రం న్యూస్, జూన్. 28**
పెనుగొండ పట్టణం జూనియర్ కాలేజీ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు నూతన అన్న క్యాంటీన్ భవనంకోసం 61 లక్షలతో మంజూరు చేయగా ఈరోజు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు



నిర్వహించి భూమి పూజ చేసిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి మరియు మంత్రి సవిత , అనంతరం ప్రజలను ఉద్దేశించి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ,
తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షపాతి, కూడు గూడు నినాదంతో ఆనాడు స్వర్గీయులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారు, రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత నందమూరి తారకరామారావు గారిది అయితే ఈనాడు ఐదు రూపాయలకే పేదలకు అన్నం పెట్టిన ఘనతమననాయకుడుముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ది అన్నారు, మరి అంతే కాకుండా గత ప్రభుత్వంలో చేసిన రీ సర్వే కారణంగా ఎంతోమంది జాయింట్ ఎల్పిఎం నెంబర్ ల వలన సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు వాటిని రెవెన్యూ అధికారులు త్వరగా పరిష్కరించా లని కోరారు అంతేకాదు వచ్చే వారం 10 రోజుల్లోనే అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది అని తెలియజేశారు మరి
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి . జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస కళ్యాణ్

**జనసముద్రం న్యూస్,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి. జూన్ 29.**
జాతీయ న్యాయ సేవ సేవాధికారి సంస్థ , న్యూఢిల్లీ వార్షిక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ , అమరావతి ఆదేశానుసారం , జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో ది.28.06.2025 నాడు అనగా శనివారం రోజున మాచర్ల కోర్టు ప్రాంగణంలో మండల్ న్యాయ సేవ కమిటీ మాచర్ల పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ది.05.07.2025 నాడు జరగబోవు జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం పరుచుకోవలసిందిగా కక్షిదారులకు తెలియపరిచారు. జాతీయ లోక్ అదాలత్ నందు అన్ని రకాల సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, గృహ హింస కేసులు, బ్యాంకు కేసులు, రాజీ చేయదగిన అన్ని రకాల క్రిమినల్



కేసులు, ఇతర కేసులు ఇరుపక్షాల మధ్య సామరస్యంగా రాజీ చేసి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.
కావున మాచర్ల న్యాయస్థానం పరిధిలోని కక్షిదారులు ఈఅవకాశాన్నిసద్వినియోగపరచుకోవాలనితెలిపారు.



కక్షిదారులు శాంతియుతంగా రాజీ చేసుకొని పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్ కం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్ కళ్యాణ్ మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల పాల్గొన్నారు.

# గ్రామంలో సాగునీటి వ్యవస్థలను పరిశీలించిన ఎమ్మెల్యే...

**- గ్రామాల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలి**
**:- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**
**- లింగవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే**
**- గ్రామంలో సాగునీటి వ్యవస్థలను పరిశీలించిన ఎమ్మెల్యే...**
**-గుడివాడలో నియోజకవర్గంలో గ్రామాల ప్రగతికి కృషి..**


**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.29.**
గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో....దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాల్లో సాగు,త్రాగునీటి వ్యవస్థలను మెరుగుపరిచినట్లు ఆయన తెలిపారు.
గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ బోర్ ను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పాడి రైతులకు ఎమ్మెల్యే రాము అందజేశారు.
అనంతరంలోగ్రామంలో సాగునీటి వంటకాలువలను రైతులతో కలిసి ఎమ్మెల్యే రాము పరిశీలించారు. సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ..**
గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. ముఖ్యంగా పేద వర్గాల అభ్యున్నతికి గొప్ప సంకల్పంతో సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ.4లో ప్రవాసాంధ్రులు , దాతలు భాగస్వామ్యులు కావాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలోని గ్రామాలప్రగతికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగు, సాగునీటి వ్యవస్థల మెరుగుకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,గాదిరెడ్డి చిరంజీవి రెడ్డి, మందపాటి గోపాలస్వామి, కొత్తకోట వెంకట శివ నాగరాజు, పెనుగోలు శ్రీనివాసరావు, గాదిరెడ్డి చిన్నబాబు, మార్క్ రాజ్, కలపాల మాణిక్యాలరావు, కాటూరి



ఏసు పాదం, రవి, రామ్మోహన్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇంచార్జ్ ప్రభావతి, సెక్రటరీ అనుల, వెటర్నరీ అధికారి లోకేష్,సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తక్షణమే ఉపాధ్యాయుల 8 రోజుల రెగ్యులర్ జీతాలు, సప్లిమెంటరీ బిల్లులను విడుదల చేయాలి.

## టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం ఏ.ఖాద్రీ విజ్ఞప్తి



**జనసముద్రం న్యూస్ జూన్ 29 కరీంనగర్**
ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల మ్యూచ్వల్ బదిలీల ద్వారా బదిలీలైన ఉపాధ్యాయుల 8 రోజుల రెగ్యులర్ జీతాలు , సప్లిమెంటరీ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం ఏ.ఖాద్రీ డిమాండ్ చేశారు.
ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ 317 జీవో బాధితుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 600 పై ఉపాధ్యాయులు మ్యూచ్వల్ బదిలీలు పొందగా వారు గత నెల ఏప్రిల్ 22 న రిలీవ్ ఐ ఏప్రిల్ 23 న క్రొత్త జిల్లా పాఠశాలల్లో జాయిన్ అయ్యారని ఐతే ఏప్రిల్ నెలలోని 8 రోజుల జీతం ఇంతవరకు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మూడునెలలకాలయాపన ఐనందున ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని, రెగ్యులర్ జీతాల సప్లిమెంటరీ బిల్లులపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగ ఉపాధ్యాయుల మెడికల్ పెండింగ్ బిల్లులను చెల్లించి నందున ధన్యవాదాలు తెలిపారు.
సప్లిమెంటరీబిల్లులను 15 పని దినాలలో చెల్లిస్తామని ప్రభుత్వం మెనిఫెస్టో లో పేర్కొన్నదని వెంటనే స్పందించిపలురకాలసప్లిమెంటరీబిల్లులనుచెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల ఊటీగా పేరుగాంచిన హార్స్లీ హిల్స్ ను బాబా రాందేవ్ కు అప్పగించవద్దు- సిపిఐ, కాంగ్రెస్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 29:**
పేదల ఊటీగా పేరుగాంచిన హార్స్లీ హిల్స్ ను సందర్శించిన సిపిఐ కాంగ్రెస్ నాయకులు. సిపిఐ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, హార్స్లీ హిల్స్ ను రాందేవ్ బాబాకి ఇస్తే పేదల ఊటీని ప్రజలకు దూరం చేస్తారని,ప్రపంచ రేవు పార్టీ కేంద్రంగా హార్స్లీ హిల్స్ ని మారుస్తారని, రాందేవ్ బాబా కు సంబదించిన పతంజలి కంపెనీ హార్సలిహిల్స్ ని ఇస్తే ఈ కొండపై వున్న సహజ వనరులను కోళ్లగొట్టడం జరుగుతుంది కానీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రజల ఆరోగ్యం కోసం ఇక్కడ యోగ సెంటర్ పెడతాం అట్టున్నా సీఎం చంద్రబాబు గారికి చిత్త శుద్ధి ఉంటే మొన్న విశాఖపట్నం లో ఒక్క 30 నిముషాల కోసం ఖర్చు చేసిన 300కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం చేపట్టిన 13 మెడికల్ కాలేజీలకు వాడివుంటే ప్రజా ఆరోగ్యం కోసరం మెడికల్ కాలేజీలు అందుబాటులో కి వచ్చేవి అని అన్నారు.
మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పెత్తం దారులకు ఇస్తున్నారు ఇది చాలా మోసపురితం. బాబా రాందేవ్ కంపెనీ కి హార్సిలి కొండను ఇస్తే ఇక్కడ యోగ సెంటర్ పేరుతో పెద్ద పెద్ద నాయకులు బసచేసే స్టార్ హెూటల్స్ వచ్చి




ఇక్కడ లోకల్ గా వున్న పేద ప్రజలకు ఈ ఆంధ్రప్రదేశ్ ఊటీ ని శాశ్వతం గా దూరం చేయడం అవుతుంది. నిన్న చంద్రబాబు విజయవాడ లోని స్టార్ హెూటల్ లో దేశంలోని పెట్టుబడిదారులతో జరిగిన మీటింగ్ ని చుస్తే స్టేట్ ని పెత్తం దారుల చేతిలోకీ ఇవ్వడానికి ప్రయత్నలు జరుగుతున్నాయి అని స్పష్టంగా అర్ధం అవుతుంది. అందుకే బాబా రాందేవ్ గత 4 రోజుల ముందే హార్సిలి హిల్సని చూసి వెళ్ళాడు.
ఇకనైనారాష్ట్రప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

# నల్లగొండ జిల్లా ప్రజలకు ఎస్పీ శరత్ చంద్ర పవర్ కీలక సూచన

**జనసముద్రం న్యూస్ నల్లగొండ జూన్ 29**
అధిక వడ్డీకి ఆశ పడవద్దు అని ప్రజలకు ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు ఆస్తులు తనక పెట్టి అప్పులు ఇస్తే తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు
ముందుగా వడ్డీ వచ్చిన అసలు రాకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు
ఎక్కువ వడ్డీ అంటున్నారు అంటేకచ్చితంగా అది మోసం అనే విషయాన్ని గ్రహించాలన్నారు



# వర్షాలు కురవాలని శివునికి జలాభిషేకం



**జనసముద్రం న్యూస్ జూన్ 29 హుజురాబాద్**
వానాకాలం సీజన్ ప్రారంభమై 25 రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో రైతులు వర్షాలు కురవాలని హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లె గ్రామ శివాలయంలో మహిళలు శివునికి



జలాభిషేకం చేశారు..
ఈ సందర్భంగా రైతులు ఆవరణ దేవున్ని వేడుకుంటూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మహిళ రైతులు పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లాలో సరికొత్త దందా వెలుగులోకి వచ్చింది



**జనసముద్రం న్యూస్ నల్గొండ జూన్ 29**
నల్లగొండ జిల్లాలో 100కు రూ 10 నుంచి 20 వడ్డీ ఇస్తానంటూ ఓ వ్యక్తి రూ.కోట్లు వసూలు చేసిన వ్యవహారం జిల్లాలో కలకలం రేపుతుంది పీఏ పల్లి ఎం వద్దిపట్ల పలుకుతుండాలో అధిక వడ్డీ ఆశతో రూ.కోట్లు వసూలు చేశారని ఈ వ్యవహారం ఎంక్వయిరీ చేయాలని ఒక వ్యక్తి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కొంతమందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది

# పేకాట శిబిరాలపై పోలీసులు దాడి



**జనసముద్రం న్యూస్ ,జూన్ 29 నల్లగొండ**
నల్గొండ జిల్లా అనుముల మండలం పేకాట ఆడుతున్న ఏడుగురిని హాలియా పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై సాయి ప్రశాంత్ వివరాల ప్రకారం అనుముల మండలం పాలెం గ్రామం శివారులోని డంపింగ్ యార్డ్ ప్రాంతంలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం తనిఖీ చేశారు. ఏడుగురు పట్టుబడగా మరో ముగ్గురు అక్కడి నుంచి పరారయ్యారు ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

# హుజూరాబాద్ లో ఘనంగా పివీ జయంతి వేడుకలు




**జనసముద్రం న్యూస్ జూన్ 29**
పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ అధ్వర్యంలో భారత రత్న, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డులో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు దేశానికి అందించిన అత్యుత్తమ సేవలను కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి మన ప్రాంత వాస్తవ్యుడు కావడం మనందరికి గర్వకారణమని, వారి సేవలను గుర్తించి భారత అత్యుత్తమ పురస్కారం భారతరత్న తో కేంద్ర ప్రభుత్వం వారిని గౌరవించిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, ఐఎంఏ డాక్టర్ రామలింగా రెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బీ మనోజ్, డాక్టర్ తోగరు విద్యాసాగర్, డాక్టర్ ప్రదీప్ రావు, ఏఎస్సై బండ సంపత్ రెడ్డి, పీడీ రాజి రెడ్డి, న్యాయవాది శ్రీనివాస్, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, కాసర్ల శ్రీహరి, మురికి గౌరీశంకర్, వేల్పుల ప్రభాకర్, ఉమ్మడి రాజమొగిలి, కలకోటి కిషన్ రావు, రావుల తిరుపతి రెడ్డి, సాగి శివ ప్రసాద్ రావు, నమశివాయ, పంజాల సుధాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్,జూన్ 29:**
మహబూబాబాద్ పట్టణ పరిధిలో శ్రీ వాసవి సేవా ట్రస్ట్ వారు ఎంపీ పీ ఎస్ రాజలిపేట మహబూబాబాద్. మా పాఠశాల విద్యార్థులకు 7500 రూపాయల ఆర్థిక సహాయంతో ఉచితంగా 125 నోట్ బుక్స్, 15 పలకలు 50 పెన్ మరియు పెన్సిల్లు 25 క్రేయాన్స్ క్యారం బోర్డ్ షటిల్ రింగ్ బాల్ స్కిప్పింగ్ చెస్ బోర్డ్ మొదలైనవి గ్రామస్తుల సమక్షంలో మా పాఠశాలలో విద్యార్థులకి ఉచితంగా సరఫరా చేశారు.
ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా ట్రస్ట్ గ్యారేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఊరు మనబడి మనమే కాపాడుకోవాలి. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలకి విరాళాలు ఇచ్చి వసతులు కల్పించే చేయాలని చెప్పారు.పాఠశాల ఇంచార్జ్ బానోతు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామస్తులే పాఠశాలని కాపాడాలని చెప్పారు.



ఈ సమావేశంలో మా తోటి ఉపాధ్యాయురాలు డి. దీప్తి , శ్రీ వాసవి సేవా ట్రస్ట్ కార్యదర్శి గోపురాము పోగ్రామ్ కన్వీనర్ డాబా శీను కత్తుల వేలేందర్ అంగన్వాడి టీచర్ సుభద్ర ఏఎన్ఎం స్వరూప రాణి ఆర్ పి ఉమా గ్రామ పెద్దలు తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు

## మంచినీటి సౌకర్యం కల్పించాలి:-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్,జూన్29:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని నరసింహస్వామి శివాలయం హచ్చన్న నగర్ కాలనీకి నీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా అనంతరం గ్రామ పంచాయతీ యు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది
కార్యక్రమం ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామా పాపయ్య మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కాలనీ వాసులకు భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసులకు భగీరథ పైపుల ద్వారా నీళ్లు వస్తున్నాయని గతంలో వేసిన బోరు ను సీజ్ చేశారు దీంతో భగీరథ నీళ్లు రాక బోరు నీళ్లు లేక ప్రజలు గత నెల రోజుల నుండి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే కాలనీ వాసులకు నీళ్ల సౌకర్యం కల్పించాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు భద్రకాళి భూలచ్చమ్మ యేసుమని మచ్చ వెంకన్న కోడి నరసయ్య వీరభద్ర నరసింహ కిషన్ స్వాతి తదితరులు పాల్గొన్నారు

## మదనపల్లి - కర్ణాటక సరిహద్దులో కారు ఢీ కొట్టి ప్రకాశం జిల్లా యువకుడు దుర్మరణం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 29:**
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె- కర్ణాటక సరిహద్దులోని బార్డర్ చెక్ పోస్టు వద్ద శనివారం కారు ఢీ కొట్టి ప్రకాశం జిల్లా యువకుడు మృత్యువాత పడ్డాడు. మదనపల్లె తాలూకా ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు. ప్రకాశం జిల్లా, పెద్దచెర్లోపల్లి మండలం, మురగామి గ్రామంలోని 2-24 మురుగుమ్మి వీధిలో కాపురం ఉంటున్న పెద్దిరెడ్డి ఎరుకలయ్య కొడుకు వీరారెడ్డి(32) రెడ్ పల్సర్ బైకులో బెంగుళూరుకు వెళుతుండగా, మదనపల్లి సరిహద్దుల్లోని బార్డర్ చెక్పోస్ట్ వద్ద కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరారెడ్డి తీవ్రంగా గాయపడగా రాయల్పాడు 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.



## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్ నజీర్ కండక్టర్ అలివేలు



**జనసముద్రం న్యూస్, దేవరకొండ జూన్ 29**
దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్ అలివేలు మంగ, డ్రైవర్ నజీర్ లు బస్సులో దొరికిన హ్యాండ్ బ్యాగ్ ను డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకున్నారు. హైదరాబాద్గోల్నాకకుచెందినఓమహిళాప్రయాణికురాలు దేవరకొండ-హైదరాబాద్ బస్సులో పోగొట్టుకున్నారు. గమనించిన కండక్టర్ డ్రైవర్ భద్రపరిచి డిపోలో అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ జరిపి బాధిత కుటుంబానికి అందజేశారు. బ్యాగులో రూ.35 వేల విలువగల మొబైల్, రూ.2000 నగదు ఉన్నట్లు తెలిపారు.
బాధితురాలు ఆర్టీసీ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించిన సిబ్బందిని ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ బాబు అభినందించారు.

## నల్లమాడ మండలంలోని గ్రామ,అనుబంధ కమిటీల ఎంపిక ఏకగ్రీవం

**నల్లమాడ,జన సముద్రం న్యూస్,జూన్ 29:**
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నల్లమాడ మండల నూతన అనుబంధ కమిటీలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నామని మండల కన్వీనర్ మైలే శంకర తెలిపారు.మండల కేంద్రంలోని టీడీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్లో మంజూరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కన్వీనర్ మాట్లాడుతూ ఇటీవలే గ్రామ కమిటీలను పూర్తి చేసుకోవడం జరిగింది.కమిటీల ద్వారా ఎన్నికోబడిన నాయకులు జూలై రెండు నుండి ఇంటి ఇంటికి కార్యక్రమం లో పాల్గొంటారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు,కమిటీ సభ్యులు పాల్గొని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తారు.ఈ సందర్భంగా నాయకులు జోనల్ ఇంచార్జ్ నరసింహులు మాట్లాడుతూ ఎన్నుకోబడిన వారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కృషి చేయాలని,పార్టీ గౌరవాన్ని,వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకొనే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కొట్లో మంజూరెడ్డి,ఎం రవికుమార్,మహేంద్ర నాయక్,బి కె మంజునాథ రెడ్డి, డి హనుమంత్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లా కొత్త వ్యవసాయ అధికారిగా ఎం.జగ్గారావు నియామకం



**జనసముద్రంన్యూస్, జూన్ 29:**
పల్నాడు జిల్లా వ్యవసాయాధికారిగా ఎం. జగ్గారావు శుక్రవారం నరసరావుపేటలో బాధ్యతలు స్వీకరించారు. రైతులకు అత్యవసర సేవలు, శిక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం ద్వారా ఉత్పత్తిని పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయనకు ఏవోలు, ఇతర అధికారులు అభినందనలు తెలిపారు.

# మత్తు పదార్థాల వినియోగం శిక్షాహర్హం

- స్వాతి మురారి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
- సరదగా మొదలై వ్యసనంలా మారుతుంది"

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్,జూన్ 29**
మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకుఈరోజు జిల్లాకేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో జడ్జి స్వాతీ మురారి మాట్లాడుతూ ఈ విదంగా చెప్పారు. మత్తు పదార్థాల వాడకం అనర్థాలపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని యువత మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు.
దేశ భవిష్యత్తు కుంగదీసే మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేయాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం సరదగా మొదలై వ్యసనంలా మారి చివరకు జీవితాన్ని సర్వనాశనం చేస్తాయని మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతారని,మత్తు పదార్థాలు సేవించడం హానికరమని, చట్టరీత్యా నేరమని, వాటిని సేవించినట్లు ఋజువైతే వారు శిక్షార్హులని అన్నారు. సాధారణంగా యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుంది. పలు రకాల సాహసాలు చేయాలని వారి మనసు ఆరాటపడుతుంటుంది. అది వారిని మత్తు పదార్థాల వైపు నడిపించే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాల




వల్ల శరీరం హుషారుగా ఉత్తేజంగా ఉన్నట్టు అనిపిస్తుంది. అది కొద్దిసేపే ఉంటుంది. మళ్లీ మళ్లీ మత్తు పదార్థాలు తీసుకోవాలని అనిపిస్తూ, ఇలా క్రమంగా ఒక వ్యక్తి వాటికి బానిస అయిపోతాడు.. దానివల్లఆనారోగ్య,ఆర్థికసమస్యలుచుట్టుముడతాయి. కుటుంబాలు అల్లకల్లోలమవుతాయి. అందువల్ల తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దలు పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలి మత్తు అనే మహా విపత్తును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం సైతం పకడ్బందీగా చర్యలు చేపట్టాలి. నిత్యం పాఠశాల స్థాయినుంచేఅవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామాజిక, ప్రసార మాధ్యమాలు, పత్రికల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి.. సరైన చికిత్స



అందిస్తే ఆ విపత్తు నుంచి బయటపడే అవకాశం ఉంది. ఇందుకు మత్తు నివారణా కేంద్రాలను ఉపయోగించుకోవాలని, మత్తును అరికట్టడానికి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాధికారులు కంకణ బద్ధులు కావాలని, మత్తు పదార్థాలకు సంబంధించిన ఏదైనా సమాచారం లభించినట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని, అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పడం జరిగింది
ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ బిక్కి నాగేశ్వరరావు, న్యాయవాదులు మోహన్ మరియుసురేష్పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "ప్రభుత్వ బాలికల కళాశాలకు 8 వైట్ బోర్డుల వితరణ "

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్,జూన్ 29**
మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహబూబాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ కు చెందిన ఖమ్మంపాటి విజయ్ ఈరోజు 20000 విలువ గలిగిన8వైట్బోర్డులను కళాశాలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులందరికీ ప్రభుత్వ కళాశాలలలు అండగా ఉండి చక్కని జీవితాన్ని ఇస్తున్నాయని, ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపకులు, పనిచేస్తున్నారని ,తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ కళాశాలలలోనే విద్యార్థులను జాయిన్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎంసెట్ ర్యాంకులను బట్టి అన్ని కళాశాలలో ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వం కల్పిస్తుందని ఈవిషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని కోరారు.




కళాశాల అభివృద్ధి కొరకు ఖమ్మంపాటి విజయ్ గతంలో 40000 ఈ సంవత్సరం 20 వేల రూపాయలను కళాశాల పేద విద్యార్థుల సౌకర్యాల కొరకు అందజేశారని ఈ సందర్భంగా విజయ్ ను కళాశాలప్రిన్సిపల్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ప్రశంసించి ,సన్మానించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ కుమార్ ,సాదిక్ అలీ, పర్వీన్ బేగం, జె స్వాతి, చొప్పరి శ్రీనివాస్, రవి కిరణ్ , బి శ్రీను, స్వాతి రాణి ,సరిత ,నవీన్ ,కిరణ్ కుమార్, సురేందర్, సృజన, స్వరూప, శ్రవణ్, అఫ్రోజ్, యాకయ్య, రవి, భాగ్యలక్ష్మి, లక్ష్మీ ,కళావతి మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రజా సేవకే అంకితమై నిత్యం ప్రజా సమస్యల తెలుసుకుంటూ ఎమ్మెల్యే డా మురళీ నాయక్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రంన్యూస్,జూన్ 29**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సేవకే అంకితమై నిత్యం ప్రజా సమస్యల తెలుసుకుంటూ పరిష్కార దిశగా కృషి చేస్తున్న ప్రజా సేవకుడే మన.. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డ్ లో పలు కాలనీ లో క్షేత్రస్థాయిలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ ఉదయంవార్డులోని పలు కాలనీలు సందర్శించారు.. .అనంతరం.అక్కడ ఉన్న రోడ్లు,స్ట్రీట్ లైట్స్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, శానిటేషన్, సంబంధించి మున్సిపల్ అధికారులతో చర్చించారు.
ఈ వార్డు కి అన్ని సౌకర్యాలు అందించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే డా మురళి నాయక్ భరోసా ఇచ్చారు.
అంతేకాకుండా పక్కనే ఉన్న ప్రభుత్వ బాలురు హాస్టల్ ను కూడా సందర్శించి పిల్లలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను తెలుసుకున్నారు హాస్టల్ గదులను, వంట రూమ్ ను కూడా పరిశీలించారు.. .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

## రైల్వే ట్రాక్ రోడ్, చంద్రవంక బ్రిడ్జి వద్ద ఉన్న గుంతలు పూడ్చి వేసిన రామకృష్ణా సేవా సమితి సభ్యులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 29:**
శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 28.06. 2025 అనగా శనివారం ఉదయం 6 గంటలకు రైల్వే గేట్ దగ్గర ఉన్న గుంతలు మరియు చంద్రవంక బ్రిడ్జి దగ్గర ఉన్న గుంతలను పూడ్చి వేసినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. రైల్వే గేట్ దగ్గర ఉన్న గుంతల వలన ట్రాఫిక్ జామ్ అయ్యి టూవీలర్ వారు, ఫోర్ వీలర్స్ వారు చాలా చాలా ఇబ్బందులు పడుతున్న విషయం మాచర్ల పట్టణ మరియు తదితర గ్రామ ప్రజలకు విధితమే. ముఖ్యంగా టూ వీలర్స్ మీద వచ్చేవారు చాలామంది రాత్రి వేళల్లో మరియు స్పీడ్ గా వచ్చే సమయాల్లో గుంతలను గమనించక చాలామంది కిందపడ్డ విషయాన్ని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి గమనించి మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో శనివారం ఉదయం 6 గంటలకు తమ సభ్యులతో కలిసి కంకర, ఇసుక, సిమెంట్ కలిపి గుంతలను పూడ్చి వేసినట్లు గోవిందరెడ్డి తెలిపారు. గతంలో కూడా చాలాసార్లు రైల్వే గేట్ దగ్గర గుంతలను పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు . మరలా వర్షాల వల్ల



ఆ గుంతలు ఎప్పటిలాగానే ప్రజలకు ముఖ్యంగా ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్న విషయం మెట్టు గోవింద రెడ్డి గమనించారు .
వెంటనే తమ సభ్యులతో కలిసి శనివారం ఉదయం 6 గంటలకు మరమ్మత్తులు చేశారు. ఈ విషయాన్ని గమనించిన ప్రజలు ముఖ్యంగా వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు.
ముఖ్యంగా చాలామంది ప్రజలు, పట్టణ ప్రముఖులు, అధికారులు, అనధికారులు, వివిధ సేవా సమితి సభ్యులు, స్వచ్ఛంద సంస్థల వారు శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులను అభినందిస్తున్నారు. గత 20



సంవత్సరాలు నుండి శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించడమే కాక ముఖ్యంగా రోడ్లపై ఎలాంటి గుంతలు పడ్డ వెంటనే స్పందించి ఈ విధంగా మరమత్తులు చేయటం చాలా అభినందించదగ్గ విషయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ముత్యాల పాపి రెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయ్ పి. శ్రీనివాసరావు, సేవాసమితి సభ్యులు వినయ్ హరి, రాజు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం 29 జూన్.2025

# విద్యుత్ అధికారులు, సిబ్బంది మారిన చరవాణి నంబర్లు

**కోరుట్ల నియోజకవర్గం, జూన్ 29(జనసముద్రం న్యూస్ ):**
మెట్‌పల్లి పట్టణంలోని మెటుపల్లి సబ్ డివిజన్ పరిధిలో గల పట్టణ, గ్రామీణ సెక్షన్ల విద్యుత్ అధికారులు, సిబ్బంది చరవాణి నంబర్లు పాత వాటి స్థానంలో కొత్తవి మనుగడలోకి వచ్చాయి. వినియోగదారులు గమనించవలసిందిగా మెటుపల్లి ఏడీఈ మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏదైనా విద్యుత్ సంబంధిత సమస్యలు పరిష్కారం మరియు సేవల కొరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సంబంధిత సిబ్బందికి ఆయా ప్రాంతాల వినియోగదారులు ప్రాథమికంగా ఫోన్ ద్వారా సంప్రంచవలసిందిగా కోరడమైనది.

**అధికారులు:**
మనోహర్, ఏడీఈ మెటుపల్లి - 8712486500,
అమరేందర్, ఏఈ టౌన్1- 8712486489,
రవి,ఏఈ టౌన్2- 8712486495
అజయ్, ఏఈ రూరల్ - 8712486477
రమేశ్, సబ్ ఇంజనీర్, సబ్ డివిజన్ - 8712486501
వసంతరావు, ఏఏఓ, ఈఆర్ఓ, మెటుపల్లి - 8712486498

**సబ్ స్టేషన్లు:**
మెటుపల్లి:8712486488
వెంకట్రావుపేట: 8712486479
వెల్లుల్ల:8712486461
జగ్గసాగర్:8712486467
ఆత్మకూరు:8712486463
మెట్లచిట్టాపూర్: 8712486462
చౌలమద్ది:8712486460
కోనరావుపేట: 8712486469
వేంపేట్:8712486476

**సిబ్బంది: మెటుపల్లి టౌన్- 1**
భద్రయ్య ఫోర్మన్: 8712486480
సీతారాం, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్:8712486487
రవీందర్,లైన్ ఇన్స్పెక్టర్: 8712486481
అప్పలస్వామి,లైన్ ఇన్స్పెక్టర్: 8712486482
మారుతి, లైన్మన్:8712486483
సురేష్, లైన్మన్:8712486484

**మెటుపల్లి టౌన్ -2:**
ప్రవంతి, సబ్ ఇంజనీర్:8712486497
రాజేందర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్:8712486494
హరిప్రసాద్,లైన్ ఇన్స్పెక్టర్: 8712486494
శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్: 8712486492
స్వామి, లైన్మన్:8712486485
మొగిలయ్య, లైన్మన్:8712486493

**మెటుపల్లి రూరల్:**
అభినయ్, సబ్ ఇంజనీర్ - 8712486478
శంకరయ్య, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్:8712486472
శ్రీదేవి,లైన్ ఇన్స్పెక్టర్ వెల్లుల్ల: 8712486473
వినోద్,లైన్ ఇన్స్పెక్టర్, ఆత్మకూరు: 8712486468
నరహరి, లైన్మన్, వెల్లుల్ల:8712486471
లక్ష్మణ్, లైన్మన్, ఆత్మకూరు:8712486465
మల్లయ్య, లైన్మన్, వేంపేట:8712486475
ప్రసాద్, లైన్మన్, కోనరావుపేట: 8712486470

# సబ్ జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 29**
మహబూబాబాద్ జిల్లా లో జైలులో ఉన్న ఖైదీలకు అందుతున్నవసతులు, సౌకర్యాలపై మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఆరా తీశారు. జిల్లా కేంద్రంలో ఉన్న సబ్ జైలును శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న వివిధ బ్యారక్ లను తిరిగి ఖైదీలతో మాట్లాడి వారికి అందుతున్న నీరు, ఆహారం, పరిశుభ్రత మరియు వైద్య సౌకర్యాల గురించి సబ్ జైల్ సూపరిండెంట్ మల్లెల శ్రీనివాస్ ను అడిగి




తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,**
క్షణికావేశంలో చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి, జైలు జీవితాన్ని తమ భవిష్యత్తుకుసోపానంగామార్చుకోవాలని,భవిష్యత్తులో ఇదే చివరి జైలు జీవితం కావాలని, ఉచిత న్యాయ సహాయం,లోక్అదాలత్,శిక్షతగ్గింపు(ప్లీబార్గేయినింగ్) మొదలైన వాటి గురించి ఖైదీలకు ఉద్బోధించారు.
ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాసరావు,బిక్షపతిడిప్యూటీ జైలర్, సదా నిరంజన్ అదనపు డిప్యూటీ జైలర్, కాజా ఖలీలుద్దీన్ హెడ్ వార్డర్, కుమార్ వార్డర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కు ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ ,రామకృష్ణాపూర్ జూన్ 28**
రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశనికి సిపిఐ జిల్లా కార్యదర్శి గా రామడుగు లక్ష్మణ్ రెండోసారి ఎన్నికైన సందర్భంగా పట్టణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యలకు పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలనుఅమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలనిరవీంద్రఖని రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని,
మున్సిపాలిటీ పరిధిలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని,ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ మీద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లిపౌలు,నక్కవెంకటస్వామి,వనంసత్యనారాయణ, కాదండి సాంబయ్య, మామిడి గోపీ,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మణెమ్మ,సిపిఐ పార్టీ నాయకులు మదాసు శంకర్,పొలవేని చెందర్, పందుల భూమయ్య,మారపెల్లి రవి,మద్దెల శంకర్, ముతుకులరాజు,బోయపోతులకొమురయ్య,కారుకూరి రాయలింగు,పాతర్ల రాములు,చీర్ల ముకుందు, ఎండీహుస్సేన్,గురవయ్య,జంగపెల్లిసత్తన్న,గంగాధరి మల్లయ్య, చిరంజీవి, బత్తుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# సేమ్స్ ఒలింపియాడ్ లో ప్రతిభ చాటిన తవక్కల్ విద్యార్థులు

**జనసముద్రం న్యూస్,రామకృష్ణాపూర్ జూన్ 28**
గతవిద్యాసంవత్సరంజాతీయస్థాయి లో నిర్వహించిన సేమ్స్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్టులో మంచిర్యాల జిల్లాలోని తవక్కల్ విద్యా సంస్థల్లో చదువుతున్న పలువురు విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు వచ్చాయని తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియజేశారు. మందమర్రిలోని తవక్కల్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న టీ. తన్విశ్రీ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్, రామకృష్ణాపూర్ కు చెందిన 9వ తరగతి చదువుతున్న అబూ హురైరా జాతీయస్థాయిలో3వర్యాంక్,4వతరగతి చదువుతున్న ఎన్. వీధిషా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్,5వ తరగతిచదువుతున్నఏ.సాయిసృజన్రాష్ట్రస్థాయిలోమొదటిర్యాంక్సాధించారని తెలియచేశారు.
ఈ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను,వారి






తల్లిదండ్రులను హైద్రాబాద్ లోని బాగ్ లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ క్రీడా కారుడైన తెలంగాణ రాష్ట్ర మొదటి అర్జున అవార్డ్ గ్రహీత శ్రీ అనూప్ కుమార్ యామ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం ,గోల్డ్ మెడల్,ప్రశంసా పత్రం,నగదుపురాస్కారాలతోఘనంగాసన్మానించారు.
ఈ సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియచేశారు.తమ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రతి సంవత్సరము ఇలాంటి అద్భుతమైన ర్యాంకులు సాధిస్తున్నారని తెలియచేశారు.

# భూదాన్ పోచంపల్లిలో ప్రారంభమైన సాగు న్యాయ యాత్ర

**-ఇక్కడ ప్రారంభమైన ఈ యాత్ర అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగనుంది**
**- రాష్ట్రంలో 800 లకు పైబడి గ్రామాల గుండా 2,400 కిలోమీటర్లు పర్యటించనుంది**
**-10 వేల మంది రైతులను ఈ యాత్రలో నేరుగా కలువనున్నది**

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.29)**
**జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-**
రైతు చట్టాలను రైతులకు చుట్టాలు చేయాలనే లక్ష్యంతో భూమి సునీల్ సార ధ్యంలో లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సాగు న్యాయ యాత్ర శనివారం రోజున భూదానోద్యమానికి నాంది పలికిన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో ప్రారంభించబడింది.నేడు ఇక్కడ ప్రారంభమైన ఈ యాత్ర అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగనుంది.రాష్ట్రంలో800లకు పైబడి గ్రామాల గుండా కొనసాగనుంది.2,400 కిలోమీటర్లు ఈ యాత్ర కొనసాగనుంది.





ఈ యాత్ర లో 10వేల మంది రైతులను నేరుగా కలవనున్నారు.ఈ యాత్ర ప్రారంభం సందర్భంగా స్థానిక వినోబా ఆశ్రమం పక్కన గల గ్రామీణ పర్యాటక కేంద్రంలో ఉన్న ఆ చార్య వినోబా భావే భూదాత వెదిరే రామచంద్రారెడ్డిలా విగ్రహాలకు పూలమాల లు వేసి,భూదాన్ స్తూపం వద్ద పుష్పాలు వేసి నివాళులర్పించారు.నాడు ఆచార్య వినోబాభావే ఇక్కడి జువ్వి చెట్టు కింద సమావేశం జరిపిన జువ్వి చెట్టుకు పూల మాలవేసి నానంతరం సాగు న్యాయ యాత్ర ప్రారంభించబడింది.అనంతరం ఈ యాత్రకుసంబంధించినకరపత్రాలనుఆవిష్కరించారు.ఈ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,కమిషన్ సభ్యుడు,లిప్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూమి సునీల్,కమిషన్ సభ్యుడు కెవిఎన్ రెడ్డి,లిప్స్ ఉపాధ్యక్షుడు జీవన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అభిలాష్, కోశాధికారి మల్లే ష్,సభ్యులు ప్రవీణ్,రవి తో పాటు స్థానిక నేతలు సామ మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి,కే.రాఘవరెడ్డి,పాక మల్లేష్ యాదవ్,మర్రి నర్సింహారెడ్డి,టి.శ్రీనివాస్,కే.కరుణాకర్‌రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ నరసింహ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి అంటున్న అతిథి అధ్యాపకులు. తిరిగి మా అతిధి అధ్యాపక ఉద్యోగాలను మాకు కల్పించండి.

**పల్నాడు జిల్లా ప్రతినిధి.**
**జనసముద్రం న్యూస్. జూన్ 29.**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని విజయపురి సౌత్ నందు గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నందు పనిచేస్తున్న కొంతమందిని ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈనెల 2 వ తేదీ నుండి మమ్మలను తొలగించారు అని మీడియాకు సమాచారం ఇచ్చారు. కళాశాలలో అభివృద్ధి కొరకు ఉత్తీర్ణత కొరకు ఎంతో సేవ చేశామని ఎన్నో సంవత్సరాలనుండి కళాశాలలో పనిచేస్తున్న మమ్ములను మా విధుల నుండి ప్రిన్సిపల్ తొలగించారు అని తెలిపారు. సొసైటీ కార్యదర్శి అధికారిక ఉత్తర్వుల కంటే ముందే తొలగించి కొత్త వారిని నియమించారు అని తెలిపారు. మాకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రిటైర్మెంట్ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 29 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల లో విద్యావృత్తిలో 34 సంవత్సరాల సేవలందించిన శనివారం నాడు పదవీ విరమణ పొందుతున్న ద్వారకాతిరుమల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి రిటైర్మెంట్ ఫంక్షన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు దంపతులకి సన్మానం చేసి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, పోలిన శీను, జడ్పిటిసి శామ్యూల్, ద్వారక తిరుమల మండల మాజీ జడ్పిటిసి మొగతడకల లక్ష్మి రమణి , యువ నాయకుడు ఓం ప్రకాష్, గ్రామ సర్పంచ్ స్వర్ణ లతా ,పాకలపాటి శేషు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# యూమాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ జాన్ సుందర్ ప్రభుత్వ పథకాలకు ఆధార్,రేషన్ తప్పని సరి

**జనసముద్రం న్యూస్ పుల్లల చెరువు,జూన్28.**
ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధారకార్డు,రేషన్ కార్డు తప్పనిసరి అని హౌసింగ్ ఏఈ జాన్ సుందర్ అన్నారు.మండలం లోని మురికిమల్లతండాలో దర్తి ఆప్ జన్ భగీరధి అభియాన్ కార్యక్రమంపై గిరిజనులకు శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ జాన్ సుందర్ మాట్లాడుతూ,ఆధార్,రేషన్ కార్డులు,పీఎం గరీబ్ కళ్యాణ్,అన్నాయోజన పీఎం ఉజ్వల యోజన,ఆయుష్మాన్ భారత్ పిఎం కిసాన్ క్రెడిట్ కార్డు పీఎం విశ్వకర్మ కుల,పుట్టిన తేదీ ధ్రువపత్రాలపై అవగాహన కల్పించారు.బడి మానేసిన,బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలహెచ్ ఎం,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ శివ ప్రకాష్, శామ్యూల్ పాల్గొన్నారు.



# విధుల నుండి బదిలీ అయిన లైబ్రరియన్ చిరు సత్కారం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 29 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల శాఖ గ్రంధాలయం లో లైబ్రరియన్ విధులు నిర్వహిస్తున్న జి బంగారు పాప జిల్లాలో అంతర్గత బదిలీలు లో భాగంగా గుండుగోల శాఖ గ్రంథాలయం కు బదిలీ అవ్వడం జరిగింది శనివారం నాడు ఆవిడను ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం మహిళా పోలీస్ పి లక్ష్మి సుజన, లైబ్రరీ హెల్పర్ బి మనీ , సి ఆర్ ఎం పి అశోక్ మరియు ద్వారకాతిరుమల నూతన శాఖ గ్రంధాలయ అధికారి ఎన్ సి హెచ్ రామకృష్ణ మరియు మహిళలు పాల్గొన్నారు

# సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి కూర్మావతారం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 29 ద్వారక తిరుమల మండలం ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర మరియు సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి రెండవ రోజు అలంకారముగా కూర్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు



## శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29)జనసముద్రం న్యూస్**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ ధరణి కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
ఈ సంవత్సరం బోనాల పండుగ లోపు నిర్మించాలన్న సంకల్పంతో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు.
భక్తిశ్రద్ధలతోశంకుస్థాపనకార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ధరణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంచాల ప్రకాష్ అధ్యక్షుడు,తండా శ్రీనివాస్ గౌడ్ జనరల్ సెక్రెటరీ,చెన్నారెడ్డి ట్రెజరర్, ఉపేందర్ గౌడ్,దిలీప్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కృష్ణారెడ్డి,నిఖిల్ కుమార్,చంద్రశేఖర్,శేఖర్ గౌడ్,వేణు,శ్యాంసుందర్, మల్లికార్జున్,వెంకటేష్,రఘువీరారెడ్డి,శ్రవణ్,విష్ణు,నరసింహారెడ్డి,రవి,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ శాఖ మాత్యులు లక్ష్మణ్ సన్మానం

**కోరుట్ల నియోజకవర్గం,**
**జూన్ 29 (జనసముద్రం న్యూస్ ):**
మెట్‌పల్లి పట్టణంలోని కోరుట్ల నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగామంత్రిహోదాలోవచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని టిపిసిసి నాయకులు మాజీ సర్పంచ్ కొమి రెడ్డి లింగారెడ్డి కోరుట్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మా నించినారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో గంగోని బాలయ్య ఎర్ర పూర్ లావుడియా మధు నారాయణ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మాటల్లో తప్ప... చేతల్లో లేని అభివృద్ధి..

**-ఊకదంపుడు ఉపన్యాసాలు... అవాకుల చెవాకుల ప్రసంగాలు..**
**-ఆ బాసు పాలైన మంత్రుల పర్యటన..**
**-మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ ధ్వజం**

జనసముద్రం న్యూస్ కోహెడ,
జూన్ 28: (కోహెడ ప్రసాదరావు)



ఊకదంపుడు ఉపన్యాసాలు అవాకులు, చెవాకుల ప్రసంగాల తో మాటల్లో తప్ప చేతల్లో అభివృద్ధి చేయని నలుగురు మంత్రుల పర్యటన ఆ బాసు పాలయ్యిందని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పట్టణంలో శుక్రవారం నలుగురు మంత్రులు చేపట్టిన పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని డాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 19 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది, ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని, కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరు కు అద్దం పడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి నిధులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు .ఇది హుస్నాబాద్ ప్రజలనుతప్పు దోవ పట్టించడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు. మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 90 శాతం వరకు పనులు తమ హయాంలోనే పూర్తి చేశామని, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం, ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని, బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా అని అంటూ, తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు. కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే దిక్కయ్యిందని అన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీపి కార్యాలయ భవనం ఎస్పీడీసీఎల్ డిఈ కార్యాలయ భవనం మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టిఏ కార్యాలయం మహాసముద్రం గండి ప్రాజెక్టు పూడ్చివేత పనులు జాతీయ రహదారి మంజూరు చేయించడం రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయించడం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం మార్కెట్ కమిటీలో ఋఅదనంగా గోదాముల నిర్మాణం ఇవన్నీ తన హయాంలో జరిగిన పనులు కావా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో 100 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్తే మాయ మాటలతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు హుస్నాబాద్ ను కబ్జాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఆరోపించారు. ఇలాంటి ఇలాంటి మోసకారి కాంగ్రెస్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్ని మంజూరు తీసుకొస్తే భవనాలు పూర్తి చేస్తే ముఖ్యమంత్రి నా ఇంటికి వచ్చిన హుస్నాబాద్ కు సతీష్ కుమార్ ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరమన్నారు. అవినీతి రహితంగా గత పది సంవత్సరాలు తనహయాంలో పరిపాలన కొనసాగిందన్నారు. ఇప్పుడు పోలీసు పోస్టింగ్లకు ఇతరత్రా రెవెన్యూ పోస్టింగులకు డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని ఇలాంటి దోపిడీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పది సంవత్సరాలలో జరిగిందని ఏ ఒక్క అధికారితో నిరూపించలేరని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారి నోటికాడ బుక్కను గొంజుకొని, దొడ్డిదారిలో బీఫామ్ పొంది, అడ్డదారిలో గెలిచిన పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన నాపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు ఉటుందని, మంత్రి పొన్నంతోపాటుకాంగ్రెస్నాయకులుగుర్తెరుగలన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా ని పరామర్శించిన విద్యా వేత్తలు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.29)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-



ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన డిగ్రీ అండ్ పీజీ ప్రవేట్ కళాశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మరియు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి.త్వరగా కోరుకోవాలని భగవంతుని వేడుకున్నారు.

# నూతన కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ముద్దం మల్లేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(జూన్.29)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం మల్లేష్ యాదవ్.

# భారతరత్న పివి నరసింహారావు గారి విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ సురభి వాణి దేవి

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్29:



కూకట్పల్లి కేపీహెచ్బీ లో పరిధిలో తెలుగు ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కేపిహెచ్బి డివిజన్లోని 6వ ఫేస్ లోని పీవీ నరసింహ రావు పార్కులో వాకర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆయన కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణిదేవి , కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు..
ఈ కార్యక్రమంలో సన్యాసిరావు, శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, అచ్యుతరామయ్య, సోమేష్, ఫణి, వెంకట్రావు, పార్వతి, ఝాన్సీ, గాయత్రి మరియు అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు...

# అక్రమ ఇసుక నిలువలు చేసిన అక్రమవ్యాపారులు.




**- రాజకీయ నాయకులు అండదండలతో ఇసుక రవాణా.**
**- ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అంటున్న ఎమ్మార్వో నాగరాజు.**

జనసముద్రం న్యూస్ జూన్ 29

మహబూబాద్ జిల్లా... బయ్యారం మండలం కోయగూడెం గ్రామపంచాయతీలో అక్రమంగా ఇసుక నిలువలు చేసిన అక్రమ వ్యాపారులు, కోయగూడెం, గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం ప్రక్కన సుమారుగా మూడు నాలుగు వందలు ట్రాక్టర్ల ఇసుక డంపు చేసి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. గ్రామస్తుల వివరణ మేరకు గత మూడు నెలల క్రితం నుండి కోయగూడెం గ్రామం నుండి నామలపాడు, కొత్తపేట, గంధంపల్లి, ఇస్లాపురం, బయ్యారం, గ్రామాలకు అక్రమ వ్యాపారులు ఇసుక తరలిస్తున్నారు. ఈరోజు ఎమ్మార్వో నాగరాజు నిల్వ ఉన్న ఇసుక గురించి వివరణ కోరగా అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.
ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటికి అవసర నిమిత్తం ఎమ్మార్వో ఆఫీసులో ఇసుకకు కూపన్లు తీసుకొని ఇసుక తోలుకోవాలని తెలియజేశారు. గూడూరు నుంచి ఇసుక తెచ్చుకొనుటకు ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎమ్మార్వో ఆఫీసులో కూపన్లు ఇస్తున్నారు.
ప్రజలుగమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అస్మిక తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

కూర బాగోలేదని విద్యార్థులు చెప్పడం తో వంట మనుషులు, మధ్యాహ్న భోజన ఇంచార్జి టీచర్ పై బీర్ల అయిలయ్య ఫైర్ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు శనివారం రోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.. పాటశాలల్లో తనిఖీ చేస్తున్న సందర్భంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో వండిన కూర బాగోలేదని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారిక తెలుపగా వంట మనుషులను మందలించారు...
ఈ సందర్భంగా లో మధ్యాహ్న భోజనం ఇంచార్జి ఎవరు అని అడుగగా అక్కడకి వచ్చిన టీచర్ ను బీర్ల అయిలయ్య కూర బాగోలేదని మండిపడ్డారు, దీంతో ఆ టీచర్ వినూత్నమైన రీతిలో, వెలుచుపుతూ బీర్ల అయిలయ్య గారికి సమాధానం ఇచ్చింది..
దీంతో మన విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని అనడం తో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారిపైన ఆ టీచర్ దురుసుగా మాట్లాడింది.
దురుసుగా మాట్లాడిన టీచర్ పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవలన్నారు. అనంతరం క్లాస్ రూమ్ లో విద్యార్థులతో మాట్లాడి టీచర్లు రెగ్యులర్గా వస్తున్నారా, చదువు ఎలా చెపుతున్నారో అడిగి తెలుసుకున్నారు..పలుసమస్యలుఉన్నాయనివిద్యార్థులుఉపాధ్యాయులు తెలుపగా,
సొంత నిధులతో వాటి మరమ్మతులు చేయించాలని, స్థానిక నాయకులకు బీర్ల అయిలయ్య తెలిపారు.

# డిండిని ప్రథమ స్థానంలో నిలుపుదాం:-ఎంఈఓ

జనసముద్రం న్యూస్ జూన్ 29: డిండి :



నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని ఎంపీడీఓకార్యాలయంలోమండలంలోనిప్రధానోపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీలు,వివోఏ లకు ఎంపీడీఓ వెంకన్న అధ్యక్షతన శనివారం ఉల్లాస్ పై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోప్యా నాయక్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయడమే ఉల్లాస్ యొక్క ఉద్దేశమని తెలిపారు.ప్రతి ఒక్కరు కష్టపడి అక్షరాస్యతను పెంచి విద్యారంగంలో డిండి మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని ఈ సందర్భంగా కోరారు.

# మాజీ ప్రధాని, పి.వి సేవలు చిరస్మరణీయం

**-నేడు 104వ, జయంతి వేడుకలు**
**-ప్రముఖ సామాజికకార్యకర్త పిడిశెట్టి రాజు**

జనసముద్రం న్యూస్, కోహెడ జూన్ 28:
(కోహెడ ప్రసాదరావు)



భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 104వ,జయంతి వేడుకలు ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద శనివారం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రైవేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ,ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి పరిపాలన దక్షకుడు అయిన పివీ నరసింహ రావు దేశానికి ప్రధాని అయిన తెలంగాణ రాష్ట్ర బిడ్డ పీవి నరసింహారావు అని ఆయన ఆర్థికవేత్త, సంస్కరణలకర్త అంటూ కొనియాడారు. దేశం ఆర్థిక సమస్యలను తట్టుకుని నిలబడుతుందటానికి కారణం పివీ ప్రారంభించివ సంస్కరణలో కారణం అన్ని కొనియాడారు.
భూ సంస్కరణలను కూడా అమలు చేసింది పీవీ చూపించిన బాటలో మనమందరం మరిచి పోలేవు లేనిదని అన్నారు.దేశంలోనే 140 కోట్ల మంది ప్రజలు గౌరవించే వ్యక్తి పీవి అని, బహుభాషా కోవిదుడు,సంఘసంస్కర్త ,ఆర్థిక వేత్త,బహుముఖ ప్రజ్ఞాశాలి అయినా పీవీ నరసింహ రావు ఆర్థికంగా భారత ప్రభుత్వం నిలదొక్కుకోవడానికి ప్రధాని హెూదాలో ఎన్నో సంస్కరణలను ప్రవేశ పెట్టారని కీర్తించారు. ముఖ్యమంత్రిగా ,కేంద్ర మంత్రిగా తనదైన రాజకీయ ముద్ర వేసిన నాయకుడు అని ఆయనను గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.గత ఏడాది ప్రధాని మోడీ నాయకత్వంలో భారతరత్న పురస్కారం వచ్చిన విషయంఅందరికి తెలిసిందేనని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిద్దప్ప శిష్యుడు నాంపల్లి రామయ్య,తంగళ్లపల్లి వాస్తవ్యులు రాచూరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి శ్రీనివాస్పటేల్,శంకర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా చెక్కును అందచేసిన ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి(జనసముద్ర న్యూస్)జూన్ 29:

రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలలో ఉన్న సభ్యులకు ప్రతిష్టాత్మకంగా కల్పించిన ప్రమాద భీమా పథకంలో భాగంగా మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన కట్టెకొల సౌమ్య కరెంట్ షాకుతో మృతి చెందగా వారి తల్లి భాగ్యలక్ష్మికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పది లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రమాద భీమా పరిహారాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహిళలకోసంఎన్నోమంచికార్యక్రమాలనుచేపట్టుతున్నామని ఒక్క రూపాయి తీసుకోకుండా పూర్తిగా లోన్ భీమా, ప్రమాద భీమా స్కీమ్ ను స్త్రీనిది సెర్ప్ ద్వారా అందించుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిది రీజినల్ మేనేజర్ మదార్, ఏపీఎం నర్మద, ఏఎమ్ సాయి చరణ్, సిసిలు చంద్రనారాయన, శ్రీనివాస్, పర్వరములు, లక్ష్మణ్, వివో లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ నాయకులు ఘన సన్మానం

కోరుట్ల నియోజకవర్గం, జూన్ 29
(జనసముద్రం న్యూస్ ):

మెట్‌పల్లి పట్టణంలోని మంత్రివర్యులు వడ్లూరి లక్ష్మణ్ మెట్పల్లి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మైనార్టీ నాయకులు మర్యాదపూర్వం కలిసి ఘనంగా సన్మానం చేశారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు జువ్వడి కృష్ణారావు మైనార్టీ నాయకులు, సోయల్ తలహా,షేక్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు



# సుల్తానాబాద్ మున్సిపల్ బిల్ కలెక్టర్ ఎసిబి దాడులు

( జనసముద్రం న్యూస్ పెద్దపెల్లి జిల్లా. )జూన్ 29

పెద్దపెల్లి జిల్లా.సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రూ.5 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సుల్తానాబాద్ మున్సిపల్ ఆర్ ఐ గా పనిచేసే వినోద్, బిల్ కలెక్టర్ విజయ్.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఇందిరమ్మ ఇండ్లకు బిజెపి కేంద్ర ప్రభుత్వం వాటా ఎంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రజలకు చెప్పాలి..?

- ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి
- 1705 కోట్ల రూపాయలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బిజెపి కేంద్ర ప్రభుత్వం కేటాయింపు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమ సొంత జాగాలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలను అందించనుంది అందులో బీజేపీ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 1.50 లక్షలను అందిస్తున్న విషయం ప్రజలకి కనీసం తెలపకపోవడం కేవలం ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నామని కేంద్ర వాటా ఇందులో ఏమాత్రం లేదని ప్రజలకు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మకమిటీలనుఏర్పాటుచేసి తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ఇండ్లు కేటాయించి ఇతరులను విస్మరించడం సరైనది కాదు కాబట్టి రానున్న లిస్టులలో తప్పనిసరిగా పార్టీలకతీతంగా నిజమైన అర్హులకు తమ సొంత జాగాలలో ఇల్లు కట్టుకోవడానికి తప్పకుండా అవకాశం కల్పించాలని,ఈ ఇందిరమ్మ కమిటీలలో ఇతర రాజకీయపార్టీలకుచెందినవారిని కూడా పొందుపరచాలని నిష్పక్షపాతంగా వ్యవహారం జరగాలని,చాలామంది ప్రజలు 5 లక్షల రూపాయలు ముందే వస్తాయేమో అని కళ్ళకు ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న పరిస్థితి కానీ గుంతలు తీసి,పిల్లర్లు కట్టి సంపు,బేస్మెంటు,భరంతి నింపినతర్వాతేడబ్బులు అనేవి విడుదల అవుతాయనేసరికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సగానికి పైగా సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పని మొదలు కానీ పరిస్థితి,కాబట్టితెలంగాణ ప్రభుత్వం వెంటనే చొరవచూపి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చులు చాలా పెరిగిపోవడం వలన అదనంగా 2 లక్షల రూపాయలను అందించడంలేదా స్టీలు,సిమెంటు,ఇసుక,కంకర,ఇటుకలు మొదలగు వాటికి సబ్సిడీ ద్వారా వ్యత్యాసం కల్పించాల్సిన అవసరం ఎంతో ఉంది కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ యొక్క ఇందిరమ్మ ఇండ్లపై దృష్టి సారించి సాంక్షన్ అయ్యి ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టని వారితో చర్చలు జరిపి సహకరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని మరియు అధికారులను కోరుచున్నామని కొమ్మిడి మహిపాల్ రెడ్డి అన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు.. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 29:**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నమలపాడు ఏకలవ్య గురుకుల పాఠశాలలో 10వ, తరగతి పాసైన విద్యార్థుల అభిప్రాయాన్ని కలుసుకోకుండా విద్యార్థులను వాళ్ళ ఇష్టారాజ్యంగా ఎంపీసీ బైపిసి చదవాలనుకునే విద్యార్థుల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా వాళ్లను వాళ్ళ ఇష్టం వచ్చిన గ్రూపులలో నెట్ వేయడం సరికాదు. అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల అభిప్రాయానికి తెలుసుకోకుండా మీ యొక్క ఇష్టారాజ్యంగా విద్యార్థులను ఏ గ్రూపులో పడితే ఆ గ్రూపును మీరు ఎలా డిసైడ్ చేసి వాళ్లను వేస్తారు. అని చదువుకునేది ఎగ్జామ్ రాసేది వాళ్ల లేదా మీరా అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రశ్నించారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోకుండా మీ యొక్క ఇష్టంగా విద్యార్థుల గ్రూపును మీరు ఎలా డిసైడ్లు చేస్తారు, అని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని హెచ్చరించారు. తక్షణమే ఏకలవ్య గురుకులంలో చదివే విద్యార్థులకు వాళ్లు ఏ గ్రూప్ తీసుకుంటారో వాళ్ళ అభిప్రాయాలను తెలుసుకొని ఆ యొక్క గ్రూపులో జాయిన్ చేయండి విద్యార్థులకు ఇష్టం లేని గ్రూపులలో పెట్టి వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడితే సహించేదే లేదని అన్నారు. తక్షణమే విద్యార్థులకు ఇష్టం ఉన్న గ్రూప్లో వాళ్లను పెట్టి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. విద్యార్థులకు ఇష్టం లేని గ్రూపులో పెట్టి వాళ్లతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని గట్టిగా ప్రశ్నించారు తక్షణమే విద్యార్థులకు ఇష్టం ఉన్న గ్రూపులలో అడ్మిషన్ చేసి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలి లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో వినేష్, సిద్దు, మహేందర్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు అండగా సిపిఐ జూలై 2 న పట్టణ మహాసభను జయప్రదం చేయండి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 29**




మహబూబాబాద్ జిల్లా లో మాసబత్తిని వెంకట్ మల్లు మిల్ట్రీ కాలనీ 551 శాఖ మహాసభల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ భారత కమ్యూనిస్టు పార్టీ మాసబత్తిని వెంకటమలు మిలటరీ కాలనీ మరియు 551 శాఖ మహాసభలు నాగేల్లి యాకమ్మ భీమరాజు వెంకన్న ల అధ్యక్షతన జరిగింది, ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ మహబూబాద్ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ నాటి స్వతంత్ర ఉద్యమం ముందు నుంచి నేటి వరకు పేద ప్రజలకు అండగా దేశంలో సిపిఐ ఉందన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు ఈ ప్రాంతాల్లో దొరల గడీలు బద్దలు కొట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిందన్నారు మలిదశ తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా కావడంలో ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో సిపిఐది ప్రత్యేక పాత్ర అని చరిత్రలో ఒక పేజీ సీపీఐ కి ఉందన్నారు రానున్న ఎన్నికల్లో సిపిఐ ని ఆశీర్వదించాలన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ మహాసభ జూలై రెండున మహబూబాద్ జిల్లా కేంద్రంలో చీరాల కట్టయ్య ఫంక్షన్ హాల్లో జరుగుతుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తారని పట్టణంలోని పార్టీ శాఖల నుండి వందలాదిగా కదిలి వచ్చి పట్టణ 14వ మహాసభను జయప్రదం చేయాలని ఆపైన మహాసభల్లో పట్టణ సమస్యలను చర్చించి ఉద్యమాలు రూపొందిస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకుంట్ల వెంకన్న 23వ వార్డు కన్వీనర్ నాగేల్లి యాకమ్మ భీమరాజు వెంకన్న బల్లెం శ్రీకాంత్ జడల నటరాజ్ తాండ్ర అంజలి ఎర్రోజు పద్మ ఆలేటి మహేష్ గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ సంఘం ఆదర్శ రైతుల సమావేశం

**జనసముద్రం న్యూస్,జూన్ 29 యాదాద్రి భువనగిరి జిల్లా**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంఘం ఆదర్శ రైతుల సమావేశం మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి భూభారతి రూపకర్త భూమి సునీల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆదర్శ రైతుల సమావేశం సందర్భంగా కోదండ రెడ్డిమాట్లాడుతూ ఆదర్శ రైతులను తీసుకుంటా గురించి మా యొక్క ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టడం జరిగింది. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వానికి ఆ రైతులకు మధ్యన దళారి వ్యవస్థ లేకుండా భూసార పరీక్షలు పంట సాగు పరీక్షలు చేపించి మట్టి భూమిలో ఏ పంటలు వెయ్యాలో వ్యవసాయ అధికారులకు చూపించే విధంగా రైతులకు లాభదాయకమైన పంటలు పండించుకొని గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఆదర్శ రైతులకు ఉపయోగపడతారని ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి ఆదర్శ రైతులను తీసుకునే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ నలుమూలల నుండి ఆదర్శ రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు కమిటీ సభ్యులు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రావ్ చౌరస్తా మాజీ ప్రధాని పివి నరసింహారావు చిత్రపటానికి ఘనంగా నివాళులు.

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి పట్టణం జగ్జీవన్ రావ్ చౌరస్తా మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి సందర్భంగా పూల దండతో ఘనంగా నివాళులర్పిస్తూ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ కొత్తగూడెం భద్రాచలంఅబ్జర్వర్ మాజీ ఫ్లోర్ లీడర్ పోత్న కు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి మాజీ – పీవీ నరసింహారావు గారికి జన్మదిన వందనాలు

ఈ జూన్ 28 న, భారతదేశ రాజకీయ చరిత్రలో ఓ మహోన్నత వ్యక్తి, భారతదేశపు రూపురేఖలను మారుస్తూ, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు గారి పుట్టినరోజు. దేశ భవితవ్యాన్ని మారుస్తూ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉన్నటువంటి సందర్భంలో అనేక సంస్కరణ తీసుకొచ్చి శ్రీకారం చుట్టిన ఈ మహనీయుడికి మనఊరు, మనదేశం, మన్నిస్తున్నతనము %-% జోహార్లు అర్పిద్దాం.

**బోధనా రంగం నుంచి దేశ నాయకత్వానికి:**

1921 జూన్ 28న తెలంగాణ రాష్ట్రం (అప్పటి హైదరాబాద్ రాష్ట్రం)లోని కరీంనగర్ జిల్లా వాంగర గ్రామంలో జన్మించిన పీవీ గారు తొలుత వ్యవసాయ విద్యార్థిగా, తర్వాత న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించారు. వివిధ భాషలపై ఆసక్తి, చదువుపై ప్రగాఢమైన మక్కువ ఉండటంతో తాను ఓ మంచి రచయితగా, అనేక భాషల పండితుడిగా ఎదిగారు. ఆయనకు 15కి పైగా భాషలలో పాఠశాల స్థాయి నుండి గ్రంథాల స్థాయిలో ప్రావీణ్యం ఉండేది.

**రాష్ట్ర స్థాయి నుంచి కేంద్ర స్థాయికి:**

తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మొదటి నాయకులలో ఒకరైన పీవీ గారు, స్వతంత్ర భారతం తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఈ హోదాలో ఆయన చేసిన ముఖ్యమైన చారిత్రక చర్యల్లో ఒకటి %-% భూమి సంస్కరణలు.

తెలంగాణ రైతాంగానికి భూమిని చట్టబద్ధంగా అందించాలన్న లక్ష్యంతో పీవీ గారు వినియోగించని భూముల స్వాధీనం, భూమి హక్కుల పట్టాల పంపిణీ, భూమి పట్టాదారు రికార్డుల నమోదు, గ్రామీణ భూమి రక్షణ వంటి సంస్కరణలు చేపట్టారు.





ఈ చర్యల వల్ల వందలాది ఎకరాల భూములు కొంతమంది పెద్దల చేతుల్లో నుంచి బయటికి వచ్చి వేలాది నిరుపేద రైతులకు న్యాయం జరిగేలా చేసింది. ఇది తెలంగాణలో గ్రామీణ సామాజిక సమత్వం సాధించడంలో గొప్ప మెరుగుదల.

**ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఆర్థిక విప్లవం:**

1991లో, దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన సమయంలో, భారతదేశ ప్రధాని పదవిని స్వీకరించిన పీవీ నరసింహారావు గారు, మన దేశ ఆర్థిక నయా పంథాను నిర్దేశించి, “లిబరలైజేషన్ – ప్రైవటైజేషన్ – గ్లోబలైజేషన్” మూడింటినీ ప్రాణం పోసారు. డా. మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించి, భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ మార్కెట్‌కి తెరిచి పెట్టారు.

ఈ నిర్ణయం వల్లే భారత్ ఒక్కసారిగా ప్రపంచ ఆర్థిక రంగంలో కుదురుకుని, కోట్లాది మధ్యతరగతి ప్రజలకు అవకాశాలు తెచ్చిపెట్టింది. పీవీ గారి ఆర్థిక సంస్కరణలు లేకపోయి ఉంటే – నేటి ఐటి విప్లవం, స్టార్టప్ సంస్కృతి, విదేశీ పెట్టుబడులు – ఇవేవీ సాధ్యమయ్యేవి కావు.

**విదేశాంగ విధానంలో పీవీ పరాకాష్ట:**

చైనా, అమెరికా, రష్యా, యూరప్ దేశాలతో మైత్రిని బలోపేతం చేయడంలో పీవీ గారి పాత్ర మరచిపోలేం. “లుక్ ఈస్ట్ పాలసీ” ద్వారా ఆగ్నేయాసియాను కొత్తగా చూచే దిశను ఏర్పరచారు. కఠినమైన గ్యుల్ఫ్ వార్ సమయంలో లక్షలాది మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తరలించటం ఆయన ప్రభుత్వమే నిర్వహించిన గొప్ప కార్యక్రమం.

**పీవీ గారి విశేషతలు:**

భారతదేశంలో హిందీ కంటే ముందు కంప్యూటర్‌తో మంత్రిత్వ కార్యాలయం నడిపిన తొలి నాయకుడు.

సంస్కృతం, ఉర్దూ, అరబిక్, పర్షియన్, లాటిన్, జర్మన్, ఫ్రెంచ్ తదితర భాషల్లో విద్యార్జన.

The Insider” అనే ఆత్మకథాత్మక నవల రచయితగా సాహిత్యానికీ తనదైన ముద్ర వేసిన గొప్ప రచయిత.

ఆయన్ని “భారతదేశపు చాణక్యుడు”, “ఆర్థిక విప్లవ శిల్పి”, “సైలెంట్ రివల్యూషనరీ” అనే పేర్లతో సత్కరించారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి మాట్లాడుతూ ఆయన హయాంలో భారతదేశం అణుశక్తి దేశంగా ఎదిగింది.

తెలంగాణ బిడ్డకు దేశం తలవంచి నమస్కరించాలి: పీవీ గారికి దేశం ఎలాంటి రుణపడి ఉందో చెప్పలేం. అయినా ఆయనకు భారతరత్న రాలేదు. ఇది దేశ రాజకీయ వ్యవస్థలోని పరస్పర అసమంజసతల ప్రతిబింబం. అయినా ఆయన చేసిన కృషి నేటి యువతకు మార్గదర్శిగా నిలుస్తుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీవీ 100వ జయంతి సందర్భంగా నిర్వహించిన “పీవీ ప్రశంసలు %-% నేషనల్ సెలబ్రేషన్” ఎంతో ప్రాశస్త్యాన్ని సంపాదించుకుంది. పీవీ గారిపై అంతర్జాతీయంగా చర్చలు జరిగాయి. భారత పార్లమెంటులో తిరిగి గుర్తింపు దొరకడమే కాకుండా, తెలంగాణలో ఆయన పేరు మీద పాఠశాలలు, సంస్థలు స్థాపించబడ్డాయి.

**సారాంశంగా:**

ఈ పుట్టినరోజు నాడు, పీవీ నరసింహారావు గారి వ్యక్తిత్వాన్ని, నాయకత్వాన్ని, విజ్ఞానాన్ని %-% దేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా మలచిన కర్తృత్వాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయనకు మన ప్రణామాలు అర్పిద్దాం.

# సర్వం స్వామి జగన్నాథం

- భక్తుల చెంతకే జగన్నాథుడు
- జై జై.... జగన్నాథం
- జగన్నాథుడు అందరివాడు
- భువనగిరి లో అంగరంగ వైభవపేతంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**యాదాద్రి భువనగిరి జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

పూరి జగన్నాథం రథయాత్ర లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం భువనగిరి ఇస్కాన్ టెంపుల్ విద్యానగర్ శ్రీమాన్ స్వరూప సిద్ది దాస్ఆధ్వర్యంలోవైభవోపేతంగాకన్నులపండుగగార థయాత్రనుభక్తులుజరుపుకున్నారు.

ప్రత్యేక వాహనానికి పూల తోరణాలు అలంకరణలు చేసి జగన్నాథ బలభద్ర సుభద్ర లను రథం పైకి ప్రతిష్ఠించి శాస్త్రోత్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథయాత్రను టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి రథయాత్రను త్రాడు లాగి ప్రారంభించారు.

దేవదేవుడు గర్భగుడి నుండి వదిలి భక్తుల చెంతకే జగనాథుడు తరలి రావడంతో పట్టణ పరిసరాలను



పావనం చేస్తూ రథాన్ని స్వామి అధిరోహించాడు. భక్తుల జయ జయ ధ్యానాల నడుమ సుభద్ర బలపద్ర సమేతంగా బయలుదేరాడు. గుండె గొంతుగా చేసుకొని జనం జయహో జయహో జగనాధఅనికీర్తిస్తుంటేచిరుమందాసుడైఆలకించాడు. ప్రేమగా రథాన్ని లాగుతుంటే అంతటి గొప్ప దేవుడు అవలీలగా ముందుకు సాగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. దీంతో శ్రీకృష్ణ భక్తులు పరవశం పొందారు. రథయాత్ర హైదరాబాద్ చౌరస్తా నుండి ప్రారంభమై జగదేవ్పూర్ చౌరస్తా, ప్రిన్స్ కార్నర్, అంబేద్కర్ చౌరస్తా, గంజి ఏరియా నుండి సాయిబాబా మందిరం వరకు కొనసాగింది.

**శ్రీకృష్ణ భక్తులు**

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరి హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే సంకీర్తనతో



మారు మ్రోగింది. అడుగు అడుగున భక్తుల కోసం వాటర్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భువనగిరి పట్టణం తోపాటు జిల్లా నలుమూలల నుండి కృష్ణ భక్తులు పాల్గొని నృత్యాలు, కీర్తనలు, భజనలు భక్తి పాటలతో సందడి చేశారు. రథయాత్రకు పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో విశాల్ ప్రభు, శ్రీనివాస్ ప్రభు, మార్తా వెంకటేశం, పసుపు నూరి నాగభూషణం, ముత్యాలు,బిలక్ష్మణ్,కృష్ణ,సోమచంద్రగుప్త,మారబోయిన అశోక్, విజయ్ ప్రభు, గోపరాజు కృష్ణ కాంత్ ప్రభు, ప్రశాంత్, ఆంజనేయులు ప్రభు, సత్యం, ఆదిత్య ప్రభు, గటికప్పల శ్రీనివాస్ పట్టణ కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో మాతాజీలు పాల్గొన్నారు.

# కోరుట్ల లోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా ద్వారా 556 మంది కోరుట్ల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.

**జనసముద్రం న్యూస్,జూన్ 29**

నవతరం, యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు.

పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా లో 1756 మంది విద్యార్థులు పాల్గొన్నారు

దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాద్వారా 556 యువతకు ఉపాధి కల్పించారు. తెలంగాణలో యువతరం గళం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించేలా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు.

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైనమేధోసంపత్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జాబ్ ప్రొఫైల్స్ మారిపోతున్నాయని కృత్రిమ మేధస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవన్నారు. కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలోభారతదేశంఅభివృద్ధిచెందాలంటే మహిళలు విద్య ,వైజ్ఞానిక, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు

జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్నతననుసంప్రదించాలనిసాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు.

తొలిమెట్టు నుంచే మలీ మెట్టుకు చేరుకుంటామని, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడేందుకు ఉద్యోగ










అనుభవం దోహదం చేస్తుందని తెలిపారు.

75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయి.

# అయ్యా కలెక్టర్ ఇదేనా సార్ న్యాయం.

- సస్పెన్షన్ పై స్టే ఆర్డర్ ఒక్క రోజులో అమలు
- ఏడు నెలలైనా అమలుకు నోచుకోని లోకాయుక్త ఆర్డర్
- కోటి రూపాయల రికవరీ ఇంకెప్పుడు సార్.
- నిధుల దుర్వినియోగంపై మీ విచారణ జాడేది సార్

**జనసముద్రం న్యూస్,జూన్.29: బుగ్గారం.జగిత్యాల జిల్లా:**
అయ్యా జిల్లా కలెక్టర్ ఇదేనా సార్ మీ న్యాయం అంటూ జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామస్తులు శనివారం జిల్లా కలెక్టర్ కు వినూత్న వినతి పత్రం అందజేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ బుగ్గారం వచ్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం వెళ్లిపోతూ జిల్లా కలెక్టర్ ఎక్కిన కారు వరకూ గ్రామస్తులు వెళ్ళి ఒక వినతి పత్రం అందజేశారు. ఆ వినూత్న వినతి పత్రం లో క్రింది విధంగా కలదు.

1) బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం పై మీరు చట్టబద్ధంగా ఎందుకు స్పందించడం లేదు సార్.

2) సర్పంచ్ సస్పెన్షన్ స్టే ఆర్డర్ ఒక్క రోజులో అమలు చేస్తరు ఏడు నెలలు అవుతున్నా గౌరవ లోకాయుక్త ఆర్డర్ ఎందుకు అమలు కావడం లేదు సార్.

3) మేము ఎన్ని పిర్యాదులు చేసినా బుట్ట దాఖలేనా సార్

4) కోటి రూపాయల "రికవరీ ఇంకెప్పుడు సార్.

5) న్యాయస్థానం ఆదేశించినా. క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు కాలేదు సార్.

6) లోకాయుక్త ధర్మ పీఠం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం మా గ్రామ పంచాయతీ పై.మీ పర్సనల్ విచారణ. ఇంకెప్పుడు సార్.

7) అవినీతి. అక్రమాలకు పాల్పడి మీ ఆదేశాలను, న్యాయ స్థానం తీర్పులను సైతం.భే ఖాతర్ చేసిన ఎంపివో అఫ్జల్ మియా. పై చర్యలు ఏవి సార్.

8) దొంగ ఎంబి రికార్డులు సృష్టించి ఇచ్చిన.ఆర్ డబ్లుఎస్ ఎ.ఈ. వివేక్ పై. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు సార్.

9) అవినీతికి పాల్పడి తప్పుడు విచారణ నివేదికలు అందజేసిన.డిఎల్పివో లు కనకదుర్గ, శ్రీనివాస్.గుప్తా. లపై" చర్యలు ఎందుకు లేవు సార్.

10) అవినీతి – అక్రమాలకు పాల్పడి నిధుల దుర్వినియోగాన్ని ప్రోత్సహిస్తూ.ఐదున్నర ఏండ్లుగా. విధుల్లో, వారికున్న బాధ్యతల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన.జిల్లా పంచాయతీ అధికారులపై. చర్యలు ఎందుకు లేవు సార్.

11) గౌరవ తెలంగాణ.రాష్ట్ర సమాచార కమీషన్ తీర్పులకు. కూడా ఎందుకు స్పందించడం లేదు సార్

12) ఆర్టీఐ దరఖాస్తులకు, అప్పీల్ లకు కూడా "సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు. సార్

13) నిధులు మింగడమే కాకుండా అనేక అక్రమాలకు పాల్పడ్డ.పంచాయతీ కార్యదర్శి



నరేందర్ ను ఎందుకు సస్పెండ్ చేయలేదు సార్

14) మా ఒక్క ఊరు పరిస్థితే ఇలా ఉంటే.ఇక జిల్లా అంతటా ఎలా ఉందో ఊహించగలమా. సార్. అయ్యా.ఇప్పటికైనా మా మీద కనికరించి మా బుగ్గారంగ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై బాధ్యులందరి మీద మా యొక్క పిర్యాదు మేరకే. క్రిమినల్ కేసులు.నమోదు చేయించి, ప్రజా ధనం రికవరీ చేయాలని.మీరు పర్సనల్ విచారణ జరిపి. వాస్తవాలను, పూర్తి దుర్వినియోగాన్ని బయట పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాయొక్క ప్రార్థన అంటూ ఆ వినతి పత్రంలో వ్రాశారు.

తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మండల అభివృద్ధి కమిటి యొక్క కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి రాజేందర్, పరుమాల చిలుకయ్య, సత్తయ్యలతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి రాబోయే అసెంబ్లీలో బయట పెడతా.

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇకపై మంత్రి చేతుల మీదు.
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





**జనసముద్రం న్యూస్,జూన్.29:**
కోరుట్ల పట్టణ జివిస్ గార్డెన్ లో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేశారు సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు కాంగ్రెస్ పార్టీ 9 రోజుల్లోనే 2 లక్షల 48 వేల 550 మంది రైతులకు రైతు భరోసా కింద 243 కోట్ల 33 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మాట్లాడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వివదిలోనే 49 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు నిజంగా మీరు తప్పు చేయకుంటే చర్చకు రావాలి కదా అని ప్రశ్నించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు సంబంధించిన నిధులను కూడా కాలేశ్వరం ప్రాజెక్టుకు మళ్ళించడం జరిగిందని దానిపై తాను మంత్రి అయ్యాక ఇటీవల హైదరాబాదులో ఆయా శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించడం జరిగిందని దానిలో జరిగిన అవినీతిపై త్వరలోనే జరగబోయే అసెంబ్లీలో బయటపెడతానన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల కృషి చేయాలన్నారు తాను కూడా ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు ఈ స్థాయిలో ఉన్నానని కేవలం అది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసేకార్యకర్తలకుతప్పకుండాగుర్తింపుఉంటుందన్నారు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో జరిగిన సమావేశంలో పార్టీ కోసం కష్టపడే తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు కావున కార్యకర్తలు కష్టపడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు రాష్ట్రంలో 28 శాతం బడ్జెట్ తన వద్ద ఉన్న శాఖలో ఉందన్నారు కావున ప్రతి శనివారం ఆదివారం జిల్లాలో అందుబాటులో ఉండి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా నేరుగా తన వద్దకు రావాలని సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు కూడా మీ ద్వారానే పంపిణీ జరిగే విధంగా అధికారులను ఆదేశించారని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూడూరు ఖాదీ బోర్డు భూములను టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు నాయకులకు అమ్మడం జరిగిందని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా ఎంక్వయిరీ జరుగుతుందని త్వరలోనే దోషులకు శిక్ష పడడం ఖాయమన్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని మెజార్టీ స్థానాలు సంపాదించుకుంటే అంత నిధులు నియోజకవర్గానికి వస్తాయని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు

నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సబ్ ప్లాన్ నిధులు అధిక మొత్తంలో మంజూరు చేయాలని కోరారుఅనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు గత ప్రభుత్వంలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పున నిర్మాణం కోసం తాను నల్ల బ్యాడ్జీని ధరించడం జరిగిందని ప్రతి నెల 22వ తేదీన నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు కావున ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం తర్వాతే తాను ధరించిన నల్ల బ్యాడ్జీని తొలగిస్తానన్నారు

ఖాదీ బోర్డుకు సంబంధించిన కిసాన్ నగర్ పూడూరు భూముల్లో జరిగిన అవినీతి జరిగిందని దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని కోరారు గత ఎమ్మెల్యే కాలేశ్వరం ప్రాజెక్టులో 100 కోట్ల కమిషన్ తీసుకున్నారన్నారు మెట్పల్లి పట్టణంలో గల ఖాదీ బోర్డు కు సంబంధించిన భూముల్లో షట్టర్లు పెట్రోల్ బంకులు ఉన్నాయని వాటి ద్వారా ఎంత ఆదాయం వస్తుంది అనేది ఇప్పటి వరకు ఎవరికీ తెలియదన్నారు దానిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కోరారు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో 5000వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని మళ్లీ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వాలు మాటలకే కానీ చేతల్లో లేవని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు 200 యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదలు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు కావున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాల హత్య కేసులో మృతుని గుర్తింపు పోలీసుల అదుపులో నిందితుడు

**జనసముద్రం న్యూస్,జూన్.29:**
**క్రైమ్ రిపోర్టర్ కాజా పాషా హత్నూర**
ఆత్మూర పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసాల గ్రామ శివారులోహత్యకుగురైన వ్యక్తిని గుర్తించడంతోపాటు హత్యకు పాల్పడిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది కాసాల గ్రామ శివారులోని ఇప్పలకుంటలో కాలిన మృతదేహాన్ని బుధవారం పోలీసులు కనుగొన్నారు హత్యకు గురైన యువకుడు కాసాల గ్రామానికి చెందిన ఎరుకల శ్రీనుగా గుర్తించినట్లు ఆత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు

హత్యకు పాల్పడిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది మృతుడు ఒక కేసుకు సంబంధించి కోర్టుకు హాజరు కావడానికి వచ్చి దౌల్తాబాద్ లో అతని స్నేహితునితో కలిసి మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఎరుకలి కృష్ణా హత్యకు దారి తీసినట్లు తెలిసింది ఆధారాలు చేదుపేసేందుకు పెట్రోల్ పోసి నిప్పుఅంటించినట్లుతెలిసిందిపోలీసులుఅధికారికంగా ప్రకటించాల్సి ఉంది



# గనులు,కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి ని కలిసిన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల జనసముద్రం న్యూస్ జూన్.29::**
హైదరాబాద్ లో గనులు,కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు కాబడ్డ అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ (ఏటీసీ) ఐటిఐ కి అనుబంధంగా ఉన్న కేంద్రానికి అప్రోచ్ రోడ్డు బాగాలేదని ,డబల్ రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగ స్పందించిన మంత్రిసంబంధితఅధికారి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి శశాంక్ ఐఏఎస్ సైతం మాట్లాడడం జరిగింది అని, అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు మంత్రిసానుకూలంగా స్పందించారని జగిత్యాల ఎమ్మెల్యే



డా. సంజయ్ కుమార్ తెలిపారు.

# ప్రశంసా పత్రం అందుకున్న చొప్పదండి హెడ్ కానిస్టేబుల్ వేణు



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూన్.29:**
కరీంనగర్ కమిషనరేట్ పరిదిలో అన్నీ పోలీస్ స్టేషన్ ల నుంచి మంచి ప్రతిభ కనిపించిన పోలీసు సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌస్ అలం గారు అభినందించారు. జిల్లా నుండి చొప్పదండి పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వేణుని సీపీ గారు ప్రశంసా పత్రం అందచేసి అభినందించారు. ఈ సందర్బంగా చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ వేణుని అభినందించారు. అదేవిధంగా చొప్పదండి పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వేణుకి శుభకాంక్షలు తెలిపారు

# మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మారం లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.29)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పంజాల రాజేష్ ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కమిషనర్ కి ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రధానంగా రైల్వే వంతెన నిర్మాణం పనుల గురించి స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలనుకమిషనర్దృష్టికి తీసుకెళ్లడంజరిగింది.

ప్రధానంగా రైల్వే వంతెన నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నవిషయం.బాధితులకునష్టపరిహార విషయంలో బ్రిడ్జి నిర్మాణంలో ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తొలగించి ఆర్టీసీ బస్సులు వచ్చేటట్టు ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తక్షణమే తొలగించాలని వారి దృష్టికి తేవడం జరిగింది.కమిషనర్ సానుకూలంగా స్పందించి.



త్వరలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా,డాక్టర్ మూల్గురం జంగయ్య,ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతం నుంచి దేశ ప్రధానిగా సేవలందించిన మహోన్నత వ్యక్తి పివి. నరసింహారావు- ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూన్.29:**
మాజీ ప్రధాని స్వర్గీయ పి.వీ.నరసింహారావు జయంతి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం. తెలంగాణ ప్రాంతం నుంచి దేశ ప్రధానిగా సేవలందించిన పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడే కాకుండా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన మంత్రి సినిమాటోగ్రఫీ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**జనసముద్రం న్యూస్,జూన్ 29 నల్గొండ :**
ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న మంత్రి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమనీ హెచ్చరించిన మంత్రి కోమటి రెడ్డి మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసి,కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నాని స్పష్టం చేశారు మీడియా స్వేచ్ఛను బెదిరింపులతో,దాడులతో అడ్డుకోవాలని ప్రయత్నించడం హేయనీయం మహా న్యూస్ పై దాడికి పాల్పడిన వారితో పాటు,ఉసిగొల్పిన వారినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు





# జగన్నాథుని రథయాత్రలో పాల్గొన్న తంగళ్ళపల్లి రవికుమార్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.29)జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించిన జగన్నాథుని రథయాత్రలో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.వారితోపాటు కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్,ఇస్కాన్ టెంపుల్ సభ్యులు పాల్గొన్నారు.

# గోపాల్ నాయక్ ఇంట్లో తేనేటి విందుకు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

**జనసముద్రం న్యూస్ జూన్ 29**
మహబూబాబాద్ జిల్లా... బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయక్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు సింగారంలోని గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కనకయ్య తమ్ముడు సురేందర్ అన్నారు.





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram